


# తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :27 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 26 - సెప్టెంబర్- 2025

## సచివాలయంలో ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కొండా సురేఖ, సీతక్క



- 'ఒక్కేసి పువ్వేసి చందమామ' అంటూ మహిళా ఉద్యోగులతో బతుకమ్మ ఆడిన మంత్రులు
- బతుకమ్మలను పేర్చి ఇళ్ల నుంచి తీసుకువచ్చిన ఉద్యోగినులు
- గడ్డం సంతోష్ రూపొందించిన బతుకమ్మ పాటను ఆవిష్కరించిన మంత్రులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క సచివాలయంలో మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు.

## భారీ వర్ష సూచన.. అన్ని జిల్లాల కలెక్టర్లకు
# సీఎం రేవంత్ రెడ్డి హై అలెర్ట్



హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. అన్ని కలెక్టర్లు హై అలెర్ట్ గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. అవసరమైతే ముందుగానే ప్రజలను ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలను తరలించాలని సూచించింది. అన్ని కాజ్ వేలను పరిశీలించి రోడ్లపైకి వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ట్రాఫిక్ ను నిలిపివేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించడంతో పాటు, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యాసంస్థలు కూడా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం కురిసే సమయంలో అనవసరంగా జనం రోడ్లపైకి రావొద్దని సూచించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి.

## హైదరాబాద్‌లో బతుకమ్మ ఉత్సవాలు..
# గిన్నిస్ రికార్డ్ లక్ష్యంగా 29న వేడుకలు..

హైదరాబాద్ : ఈ నెల 29న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు మాట్లాడుతూ.. ఈ నెల 27న ట్యాంక్‌బండ్ పై బతుకమ్మ కార్నివాల్, 28న బైక్, సైకిల్ ర్యాలీలు, 29న సరూర్‌నగర్ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో బతుకమ్మ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, 30న ట్యాంక్ బండ్‌పై సద్దుల బతుకమ్మ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు, దీనికి అనుగుణంగా ప్రతిష్ఠాత్మకంగా సన్నాహాలు జరగాలని సూచించారు. ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, ట్యాంక్ బండ్‌తో పాటు పీవీ మార్గ్, సచివాలయం, సరూర్ నగర్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నింటినీ విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు.



### బతుకమ్మల నిమజ్జనం

బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అలర్ట్ చేశారు. మహిళలకు సౌకర్యాలు కల్పించాలని వారు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పండగ ప్రాశస్త్యానికి అద్దం పట్టేలా హైదరాబాద్‌లో చారిత్రక ప్రదేశాలతో పాటు ప్రధాన జంక్షన్లను అందమైన ఆకృతులతో, విద్యుత్ దీపాలతో అలంకరించాలి, వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యాటక, సాంస్కృతిక, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పోలీస్, ట్రాన్స్‌కో, ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మిగతా..2లో

## 97 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీల్
# 62 వేల 370 కోట్లతో ఒప్పందం

- 64శాతం దేశీయంగా తయారైనవే ఉంటాయన్న రక్షణశాఖ
- 2027-28 నుంచి నూతన యుద్ధవిమానాలను అందించనున్న హెచ్ఏఎల్



ఢిల్లీ : వైమానిక దళం కోసం 97 తేజస్ తేలికపాటి యుద్ధ విమానాల కొనుగోలుకు హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తో కేంద్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. 97 యుద్ధ విమానాల కొనుగోలుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించిన నెల రోజుల తర్వాత తో రక్షణశాఖ ఒప్పందంపై సంతకం చేసింది. ఇందులో 68 సింగిల్ సీట్? ఫైటర్ ఎయిర్?క్రాఫ్ట్? కాగా మరో 28 ట్విన్? సీట్? విమానాలు ఉన్నాయి. 2021లో 48 వేల కోట్ల రూపాయల విలువైన 83 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు తో రక్షణ శాఖ ఒప్పందం చేసుకుంది. తాజాగా చేసుకున్న ఒప్పందం రెండోది. 97 తేజస్-లను 62 వేల 370 కోట్లతో రక్షణ శాఖ కొనుగోలు చేయనుంది. ఈ యుద్ధ విమానాల్లో ఆధునిక ఫీచర్లైన స్వయం రక్షా కవచ్, నియంత్రణ వ్యవస్థలు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై
# తీవ్ర వ్యతిరేకత ఉంది..



- పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు
- అందరితో మమేకం కావాలని,
- గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలన్న కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, తెలంగాణ ప్రజానీకం మిగతా..2లో

## వెనుకబడిన వర్గాల కోసం
# 'మోస్ట్ బ్యాక్‌వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో'

- బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ రాహుల్ గాంధీ కీలక ప్రకటన
- 'బీజేపీ అబద్ధాలు చెబుతోంది. దారి మళ్లించే కుట్రలు చేస్తోంది.



ఢిల్లీ : బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మోస్ట్ బ్యాక్?వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో విడుదల చేశారు. వెనుకబడిన వర్గాలను బలోపేతం చేయడం, వారి భాగస్వామ్యాన్ని పెంచడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'బీజేపీ అబద్ధాలు చెబుతోంది. దారి మళ్లించే కుట్రలు చేస్తోంది. కాంగ్రెస్ మాత్రం వెనుకబడిన, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు పూర్తి హక్కులు కల్పించడంలో కట్టుబడి ఉంది. బిహార్‌లో వెనుకబడిన వర్గాలను బలోపేతం చేసి, వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి మేం ఈ మేనిఫెస్టో తీసుకొస్తున్నాం. ఈ వర్గాల ప్రగతికి విద్యే అత్యుత్తమ మార్గం. అందుకే విద్యా రంగంలో వారికి మరింత అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నాం' అని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు. మిగతా..2లో

## జీఎస్టీ సంస్కరణలపై స్పందించిన సీఐఐ వెస్టర్న్ రీజియన్ అధ్యక్షుడు బాగ్లా

- జీఎస్టీ సంస్కరణలు పరిశ్రమలకు పన్ను దాఖలును సరళీకృతం చేశాయన్న బాగ్లా
- కొత్త చట్టం కింద ప్రభుత్వం రెండు ప్రధాన మార్పులను చేపట్టిందని వెల్లడి
- భారత ఆర్థిక వ్యవస్థ వేగంవంతమైన వృద్ధి పథంలో ఉందని వ్యాఖ్య




ఢిల్లీ : ఇటీవలి జీఎస్టీ సంస్కరణలు పరిశ్రమలకు పన్ను దాఖలును సరళీకృతం చేశాయని, తద్వారా మిగతా..2లో

## నేను భారత్‌కు పెద్ద అభిమానిని, ఆ దేశమంటే చాలా ఇష్టం : అమెరికా మంత్రి

- భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింత పెంచుకోవడానికి ఎదురు చూస్తున్నామని వ్యాఖ్య
- అద్భుతమైన మిత్ర దేశం భారత్‌తో ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలన్న మంత్రి
- న్యూఢిల్లీపై పెనాల్టీలు విధించాలని అమెరికా కోరుకోవడం లేదన్న క్రిస్ రైట్



ఢిల్లీ : భారత్‌కు తాను పెద్ద అభిమానినని, ఆ దేశమంటే తనకు చాలా ఇష్టమని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ అన్నారు. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద ప్రజాస్వామ్య మిగతా..2లో

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన మెగా డీఎస్సీ ఉత్సవ్ సభ..



- 1994 నుంచి 2025 మధ్య 14 డీఎస్సీలను సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో నిర్వహించారు.
- దీంతో 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనతను తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలు దక్కించుకున్నాయి.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మెగా డీఎస్సీ ఉత్సవ్ సభకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ నుంచి బయలుదేరారు. మొత్తం 7 ప్రత్యేకమైన బస్సుల్లో సభా ప్రాంగణానికి

# తిరుమలలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

## - ఏఐతో రద్దీ నియంత్రణ

- ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కలిసి శ్రీవారిని దర్శించుకున్న సీఎం
- తిరుమలలో వేంకటాద్రి నిలయాన్ని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి, సీఎం
- ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన చంద్రబాబు




అమరావతి : తిరుమలలో భక్తుల సౌకర్యార్థం మరో రెండు ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా వేంకటాద్రి నిలయం పీఏసీ-5 వసతి సముదాయం ప్రారంభమయ్యాయి. ఈ రెండు ప్రాజెక్టులు భక్తుల దర్శన అనుభవాన్ని

## సీఎంను 'కుప్పం ఎమ్మెల్యే' అన్న వైసీపీ ఎమ్మెల్సీ...
# మండలిలో రగడ



- సీఎం చంద్రబాబును 'కుప్పం ఎమ్మెల్యే' అని పిలిచిన వైసీపీ సభ్యుడు రమేశ్ యాదవ్
- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన టీడీపీ ఎమ్మెల్సీలు... క్షమాపణ చెప్పాలని డిమాండ్
- వివాదాస్పద వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన ఛైర్మన్
- జగన్‌ను 'పులివెందుల ఎమ్మెల్యే' అనడానికి ప్రతిగా వైసీపీ కౌంటర్
- ఇకపై మంత్రులను నియోజకవర్గాల పేర్లతోనే పిలుస్తామని స్పష్టీకరణ

మొదటి పేజి తరువాయి

## జీఎస్టీ సంస్కరణలపై స్పందించిన సీఐఐ వెస్టర్న్ రీజియన్ అధ్యక్షుడు బాగ్లా

దేశంలో వ్యాపార సౌలభ్యాన్ని పెంచుతాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) పశ్చిమ ప్రాంత అధ్యక్షుడు రిషి కుమార్ బాగ్లా గురువారం పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన సీఐఐ సదస్సు సందర్భంగా ఆయన ఐఏఎన్ఎస్‌తో మాట్లాడుతూ, నూతన విధానం కింద ప్రభుత్వం రెండు ప్రధాన మార్పులు చేపట్టిందని బాగ్లా గుర్తు చేశారు. "మొదటిది, పన్ను శ్లాబులను రెండుకి తగ్గించారు. దీనివల్ల వస్తువులు గణనీయంగా చౌకగా మారడంతో పాటు వినియోగదారులకు మరింత అందుబాటులోకి వచ్చాయి. రెండవది, జీఎస్టీ 2.0లో ప్రభుత్వం పరోక్ష పన్ను వ్యవస్థను మరింత సరళీకృతం చేసింది. ఇది పన్ను దాఖలును సులభతరం చేయడంతో పాటు వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహిస్తుంది" అని ఆయన అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధి పథంలో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రహదారులు, విమానాశ్రయాలు, గ్రామీణ ప్రాంతాల అనుసంధానం వంటి మౌలిక సదుపాయాలలో ప్రభుత్వం పెట్టుబడులను పెంచుతోందని బాగ్లా తెలిపారు. ఇది ఉపాధిని పెంచడంతో పాటు ఆర్థిక వనరులను సృష్టిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## సచివాలయంలో ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కొండా సురేఖ, సీతక్క

'ఒక్కేసి పువ్వేసి చందమామ' అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు మహిళా ఉద్యోగులు తమ ఇళ్ల నుంచి బతుకమ్మలను అందంగా పేర్చి సచివాలయానికి తీసుకువచ్చారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క పక్కపక్కనే నిలబడి బతుకమ్మ ఆడి సందడి చేశారు.

### బతుకమ్మ పాట ఆవిష్కరణ

ప్రముఖ గాయకుడు గడ్డం సంతోష్ రూపొందించిన బతుకమ్మ పాటను సచివాలయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రజాపాలనపై సంతోష్ రూపొందించిన ఈ బతుకమ్మ పాటను మంత్రులు ప్రశంసించారు. "కాంగ్రెస్ పాలన కష్టాలను బాపింది ఉయ్యాలో" అంటూ రూపొందించిన ఈ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## హైదరాబాద్‌లో బతుకమ్మ ఉత్సవాలు..

## గిన్నిస్ రికార్డ్ లక్ష్యంగా 29న వేడుకలు..

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

స్టేడియంలో పది వేల మందితో వేడుకలు..

సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 29న పది వేల మందితో బతుకమ్మ వేడుకలు, 63 అడుగుల ఎత్తైన బతుకమ్మను ఏర్పాటు చేసి గిన్నిస్ బుక్ రికార్డుల్లో చేర్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలను తరలించే బాధ్యతను సెర్ప్ అధికారులు తీసుకోవాలని, దీనికి తోడు మిగిలిన వారిని తీసుకువచ్చేందుకు హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. జానపద, గిరిజన కళాకారుల మధ్య వేలాదిమంది మహిళలు బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి ట్యాంక్‌బండ్?లో నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు, హైదరాబాద్ నగర వాసులు పెద్ద ఎత్తున బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని విజయంతం చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభ రాణి, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది..

బీఆర్ఎస్, కేసీఆర్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈరోజు పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ప్రస్తుతం పల్లెల్లో నెలకొన్న పరిస్థితిని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా బీఆర్ఎస్ నేతలు బతుకమ్మ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన మెగా డీఎస్సీ ఉత్సవ్ సభ..

వెళ్లారు. ఈ నేపథ్యంలో కాసేపు బస్సు డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. జిల్లాల వారీగా నేతలకు బస్సులు కేటాయింపు చేశారు. అనంతరం సభా ప్రాంగణానికి ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఉత్సాహ ధ్వనుల మధ్య సభ ప్రారంభమైంది. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు సీఎం నియామక పత్రాలు అందజేయనున్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు తన మాట నిలబెట్టుకున్నారని టీడీపీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. 1994 నుంచి 2025 మధ్య 14 డీఎస్సీలను సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో నిర్వహించారు. దీంతో 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనతను తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలు దక్కించుకున్నాయి. 2025 ఏడాదిలో మెగా డీఎస్సీ ప్రక్రియను 150 రోజుల్లో మంత్రి నారా లోకేష్ పూర్తి చేశారు. 106 కేసులతో మెగా డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు యత్నించినా అడ్డంకులను అధిగమించి డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టడంపై అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కుటుంబసభ్యులతో కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు తరలివచ్చారు.

## నేను భారత్‌కు పెద్ద అభిమానిని, ఆ దేశమంటే చాలా ఇష్టం : అమెరికా మంత్రి

దేశమైన భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి ఎదురు చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. న్యూయార్క్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ అద్భుత మిత్ర దేశమైన భారత్‌తో అమెరికా ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం భారత్ మరో అంశంలో చిక్కుకుందంటూ, రష్యా నుంచి చమురు కొనుగోలును ఉద్దేశించి అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయాల్సిన అవసరం భారత్‌కు లేదని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే తక్కువ ధరకు లభించడం వల్ల ఆ కొనుగోళ్లను కొనసాగిస్తోందని అన్నారు. కానీ చమురు విక్రయాలతో వచ్చిన ఆదాయాన్ని రష్యా యుద్ధానికి వినియోగిస్తోందని ఆయన పేర్కొన్నారు. కాబట్టి అలాంటి దేశంతో వాణిజ్యాన్ని భారత్ ముగించుకుంటే బాగుంటుందని హితవు పలికారు. న్యూఢిల్లీపై పెనాల్టీలు విధించాలని అమెరికా కోరుకోవడం లేదని క్రిస్ రైట్ స్పష్టం చేశారు. కేవలం యుద్ధాన్ని ముగించాలని మాత్రమే చూస్తున్నామని వెల్లడించారు. భారత్ తమ ఇంధన దిగుమతుల గురించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించుకుంటుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

### ఆ సైకోని కలిసేందుకు వెళ్లలేదు" - అసెంబ్లీలో బాలకృష్ణ ఫైర్

జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందన్న నందమూరి బాలకృష్ణ – తప్పుగా మాట్లాడి ఉంటే క్షమించాలని కోరిన బాలయ్య ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మాజీ సీఎం జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానంపై బాలకృష్ణ స్పష్టమైన స్పందన ఇచ్చారు. జగన్ హయాంలో సినీ ప్రముఖుల అవమానం: అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, "జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగింది. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలవడానికి ఇష్టపడలేదు. చివరికి చిరంజీవి గట్టిగా అడిగాకే ఆయన కలిశారు" అని వ్యాఖ్యానించారు. అభ్యంతరం వ్యక్తం చేసిన నందమూరి బాలకృష్ణ: ఈ వ్యాఖ్యలకు బాలకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ "ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరు. నిజానికి ఆ సైకో గాడిని కలవడానికి నాకు కూడా ఆహ్వానం వచ్చింది. కానీ నేను వెళ్లలేదు. చిరంజీవికి అవమానం జరిగిందనేది మాత్రం వాస్తవమే" అని అన్నారు. తన అనుభవం పంచుకున్న బాలకృష్ణ: నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ "ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫిలిం డెవలప్?మెంట్? కార్పొరేషన్‌లో నా పేరు తొమ్మిదో స్థానంలో ముద్రించారు. అది చూసిన వెంటనే నేను అభ్యంతరం వ్యక్తం చేశాను. ఎవరు ఈ విధంగా రాశారో కూడా ప్రశ్నించాను. ఏ తప్పు జరుగుతున్నా, అసెంబ్లీకి స్పష్టత ఇవ్వాలనే నేను స్పందించాను" అని తెలిపారు. అసెంబ్లీలో తన వ్యాఖ్యలను అపార్థం చేసుకోకూడదనే ఉద్దేశంతో "ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే క్షమించండి. నా ఉద్దేశం స్పష్టత ఇవ్వడం మాత్రమే" అని బాలకృష్ణ సభను కోరారు. అసెంబ్లీలో చర్చ హాట్ టాపిక్: ఈ వ్యాఖ్యలతో అసెంబ్లీలో వాతావరణం కాసేపు వేడెక్కింది. సినీ రంగానికి చెందిన ప్రముఖుల గౌరవం దెబ్బతిన్న విషయం గురించి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఆయన ముక్కుసూటి తనాన్ని, నిజాయితీగా వ్యవహరించే స్వభావాన్ని మరోసారి చూపించాయి. మరోవైపు, సినీ రంగానికి చెందిన సమస్యలను ఎప్పుడూ ముందుకు తెస్తానని ఆయన చెప్పకనే చెప్పారు. మొత్తం మీద, జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం అసెంబ్లీలో మళ్లీ చర్చనీయాంశమైంది.

# తిరుమలలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

మొదటి పేజి తరువాయి

మరింత సులభతరం చేయనున్నాయి. తొలుత తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం కొత్తగా నిర్మించిన వేంకటాద్రి నిలయం పీఏసీ-5 వసతి సముదాయం ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అత్యాధునిక వసతి సముదాయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు లోకేశ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పాల్గొన్నారు. 4 వేలమందికి ఉచిత వసతి సౌకర్యం: రూ.102 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఐదంతస్తుల సముదాయంలో ఒకేసారి 4 వేలమంది భక్తులకు ఉచిత వసతి లభించనుంది. భక్తులు ముందస్తు బుకింగ్ లేకపోయినా వసతి పొందే అవకాశం ఉంది. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24 గంటల వేడి నీటి సదుపాయం అందుబాటులో ఉంచారు. భక్తులకు మెరుగైన వసతి కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం. ప్రత్యేక సదుపాయాలు: పీఏసీ-5 ప్రాంగణంలో ఒకేసారి 80 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకునేలా కల్యాణకట్ట నిర్మించారు. అంతేకాకుండా, ఒకేసారి 1,400 మంది భోజనం చేయగల రెండు



డైనింగ్ హాళ్లు ఏర్పాటు చేశారు. ఉపరాష్ట్రపతితో కలిసి సీఎం చంద్రబాబు వసతి గృహం బుకింగ్ కౌంటర్‌ను పరిశీలించి, తొలి బుకింగ్ టోకెన్‌ను భక్తులకు అందజేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం: అనంతరం తిరుమల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను కూడా ప్రారంభించారు. ఈ సెంటర్ ఏఐ, క్వాంటమ్ రెడీ అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీలతో పనిచేయనుంది. 6 వేల సీసీ కెమెరాల సహాయంతో 3డీ మ్యాపింగ్, రెడ్ స్పాట్ల గుర్తింపు, రద్దీ నిర్వహణ వంటి కీలక కార్యకలాపాలు ఈ సెంటర్ ద్వారా జరుగుతాయి. అలిపిరి నుంచి తిరుమల వరకు భక్తుల తరద్దీ, క్యూలైన్ల నియంత్రణకు ఇది సహకారం అందిస్తుంది. సీఎం సూచనలు: సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్న సమయంలో, క్యూలైన్లలో వీడియోల ద్వారా శ్రీవారి వైభవం చూపించాలి. అదేవిధంగా, టీటీడీ ఆధ్వర్యంలోని అన్ని ఆలయాలను తో అనుసంధానం చేయాలి" అని అధికారులకు సూచించారు. తిరుమలలో ప్రారంభమైన పీఏసీ-5 వసతి సముదాయం భక్తులకు ఒక గొప్ప వరం కానుంది. మరోవైపు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆధునిక టెక్నాలజీల సాయంతో భక్తుల రద్దీ నియంత్రణలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. వసతి, భోజనం, తలనీలాలు, రద్దీ నిర్వహణ వంటి అన్ని సదుపాయాలు కలిపి భక్తుల దర్శనం మరింత సులభతరం కానుంది.

# వెనుకబడిన వర్గాల కోసం 'మోస్ట్ బ్యాక్‌వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో'

మొదటి పేజి తరువాయి

### ప్రైవేటు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు : రాహుల్ గాంధీ

ఇకపై ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో రిజర్వ్ చేసిన సీట్లలో సగం ఎస్?సీ/ఎస్?టీ/ఓబీసీ/ఈబీసీ పిల్లలకు కేటాయిస్తాం. నియామకాలలో జరిగే అన్యాయ పద్ధతులను రద్దు చేస్తాం ఇది కేవలం విద్య గురించే కాదు. వెనుకబడిన వర్గాల సమానత్వం, గౌరవం కోసం పోరాటం. ఇదే నిజమైన సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి హామీ' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, అతి వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం 10 తీర్మానాలు చదివి వినిపించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే తప్పకుండా ఈ హామీలను నేరవేరుస్తామని చెప్పారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం నిర్వహించిన కులగణన ప్రకారం, బిహార్? జనాభాలో 36శాతం మంది ఈబీసీలు ఉన్నారని అన్నారు. స్థానిక సంస్థలు, పంచాయతీల్లో ఈబీసీల రిజర్వేషన్లు 20శాతం నుంచి 30 శాతానికి పెంపు.లకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో (?25 కోట్లు వరకు) 50 శాతం వాటా. ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రవేశాలకు హక్కు. భూమిలేని కుటుంబాలకు పట్టణాల్లో 3 డెసిమల్, గ్రామీణ ప్రాంతాల్లో 5 డెసిమల్ భూమి కేటాయింపు' అని రాహుల్ గాంధీ తెలిపారు. బిహార్‌లో తమ కూటమి అధికారంలోకి



వస్తే వారి సమాజంపై జరిగే దాడులకు వ్యతిరేకంగా కొత్త చట్టం తెస్తామని చెప్పారు. స్థానిక సంస్థల్లో అధిక రిజర్వేషన్లు, విద్య, గృహనిర్మాణం, ప్రభుత్వ కాంట్రాక్టులలో ప్రత్యేక ప్రయోజనాలు వంటి చర్యలను హామీ ఇచ్చిందని అన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఇటీవల ఓట్ల చోరీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత ఎన్నికల సంఘంపై దాడిని మరింత పెంచారు. ఈసీని ఎన్నికల కాపలాదారునిగా అభివర్ణించారు. తెల్లవారు జామున నిద్రలేచి ఓట్లచోరీకి పాల్పడు తున్నారని, దొంగలను రక్షిస్తుందని ఆరోపించారు. ఓట్లను చోరీకి పాల్పడుతున్న వారు తెల్లవారుజామున 4గంటలకు నిద్రలేచి, 36సెకండ్లలో ఇద్దరు ఓటర్లను తొలగించిన తర్వాత మళ్లీ నిద్రకు ఉపక్రమిస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. వారిని ఓ క్రమపద్ధతిలో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికలసంఘం ఓట్లచోరీకి పాల్పడినవారిని కాపాడటం ఆపాలని, ఓట్లచోరీపై దర్యాప్తు చేస్తున్న కర్ణాటక సీఐడీ కోరిన సమాచారాన్ని వారంలోపు అందించాలని శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు

# 97 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీల్
# 62 వేల 370 కోట్లతో ఒప్పందం

మొదటి పేజి తరువాయి

సహా 64శాతం దేశీయంగా తయారైనవే ఉంటాయని రక్షణ శాఖ తెలిపింది. భారత్‌లో తయారైన 67వస్తువులను తేజస్‌లో ఉపయోగిస్తున్నట్లు వివరించింది. 2027-28 నుంచి నూతన యుద్ధ విమానాలను క్రమంగా వైమానిక దళానికి అందించనుంది. వాయుసేన వీడ్కోలు పలికిన మిగ్-21 యుద్ధ విమానాల స్థానాన్ని ఇవి భర్తీ చేయనున్నాయి. వైమానిక దళానికి 42 స్క్వాడ్రన్లను అధికారికంగా కేటాయించగా యుద్ధ విమానాల కొరతతో 31 స్క్వాడ్రన్లు మాత్రమే పనిచేస్తున్నాయి. అతి ప్రమాదకర గగనతల వాతావరణంలోనూ పోరాడే సామర్థ్యం తేజస్ పోరాట విమానాలకు ఉంది. అయితే, భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్-2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్-414 414 ) ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం నడుస్తోంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్ఏతో కలిసి భారత్‌లో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనం వెల్లడించింది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్‌కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది.

### మిగ్-21 యుద్ధ విమానాలకు వీడ్కోలు

మరోవైపు మిగ్-21 ఫైటర్ జెట్‌లకు తుది వీడ్కోలు పలికేందుకు వాయుసేన ఏర్పాట్లు చేస్తోంది. 6 దశాబ్దాల పాటు భారత వాయుసేనకు వెన్నెముకగా నిలిచిన మిగ్-21 ఫైటర్ జెట్‌ల సేవలు శుక్రవారంతో నిలిచిపోయిన్నాయి. "పాంథర్స్" అనే పేరుతో పిలిచే 23వ నంబర్ స్క్వాడ్రన్‌కు చెందిన మిగ్-21 జెట్‌లలో చివరిదానికి చండీగఢ్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో వీడ్కోలు పలకనున్నారు. శుక్రవారం ఎయిర్ చీఫ్ మార్షల్ %ాూా% సింగ్ 'బాదల్ 3' అనే కాల్ సైన్‌తో స్క్వాడ్రన్ చివరి యాత్రను చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్



%ఖ%.త్రిపాఠి పాల్గొననున్నారు. మిగ్-21 యుద్ధ విమానాలు రష్యాకు చెందినవి. ఆరు దశాబ్దాల క్రితం భారత వాయుసేనలోకి చేరి కీలక సేవలు అందించాయి. అయితే హైస్పీడ్ ల్యాండింగ్ వల్ల మిగ్-21 ఫైటర్ జెట్‌లు నడపడం పైలట్లకు సవాలుతో కూడుకున్నవనే భావనలున్నాయి. షార్ట్ రన్‌వేలపై దిగడం కష్టతరం కావడంతో పలుమార్లు ప్రమాదానికి గురయ్యాయి.

# సీఎంను 'కుప్పం ఎమ్మెల్యే' అన్న వైసీపీ ఎమ్మెల్సీ... మండలిలో రగడ

మొదటి పేజి తరువాయి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో గురువారం నాడు తీవ్ర రగడ చెలరేగింది. ముఖ్యమంత్రి చంద్రబాబును వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ ఒకరు 'కుప్పం ఎమ్మెల్యే' అని సంబోధించడం సభలో దుమారానికి దారితీసింది. అధికార టీడీపీ సభ్యులు దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో వాడివేడి వాతావరణం నెలకొంది. 'సూపర్-6' పథకాలపై జరిగిన లఘు చర్చ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిని 'కుప్పం ఎమ్మెల్యే' అని ప్రస్తావించారు. దీంతో మంత్రులు, టీడీపీ ఎమ్మెల్సీలు ఒక్కసారిగా తమ స్థానాల నుంచి లేచి నిరసన తెలిపారు. సభా నాయకుడైన ముఖ్యమంత్రిని అగౌరవపరిచేలా మాట్లాడారని, రమేశ్ యాదవ్ వెంటనే క్షమాపణ చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రి సభా నాయకుడు అనే విషయాన్ని వైసీపీ సభ్యుడు ఎలా మర్చిపోతారు?" అని ఆయన ప్రశ్నించారు. సభ్యుల నిరసనతో జోక్యం చేసుకున్న మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు... రమేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని నిర్ధారించారు. వాటిని సభా రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. సభ్యులందరూ నిబంధనలకు కట్టుబడి, సభా సంప్రదాయాలను గౌరవిస్తూ హుందాగా ప్రవర్తించాలని ఆయన సూచించారు. అయితే, ఈ వ్యాఖ్యల వెనుక రాజకీయ కారణాలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. టీడీపీ నేతలు ప్రతిపక్ష నేత జగన్ ను పదేపదే 'పులివెందుల ఎమ్మెల్యే' అని సంబోధించడంతో, దానికి ప్రతిగానే తాము కూడా ముఖ్యమంత్రిని, మంత్రులను వారి వారి నియోజకవర్గాల పేర్లతో పిలవాలని నిర్ణయించుకున్నట్లు వైసీపీ ఎమ్మెల్సీలు చెబుతున్నారు. ఇకపై చంద్రబాబును 'కుప్పం ఎమ్మెల్యే' అని, లోకేశ్‌ను 'మంగళగిరి ఎమ్మెల్యే' అని, పవన్ కల్యాణ్‌ను 'పిఠాపురం ఎమ్మెల్యే' అని పిలుస్తామని వారు అసెంబ్లీ లాబీ చిట్ చాట్ లో సంభాషణలో చెప్పినట్టు తెలుస్తోంది. అంతకుముందు చర్చలో, ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే 'సూపర్-6' సూపర్ హిట్ అంటూ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని రమేశ్ యాదవ్ ఆరోపించారు. దీనికి టీడీపీ సభ్యులు బదులిస్తూ, తమ ప్రభుత్వం హామీలను అమలు చేస్తుండటం వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఈ గందరగోళం నడుమ 'సూపర్-6' పై చర్చను ఛైర్మన్ శుక్రవారానికి వాయిదా వేశారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025కు పెద్దపల్లి జిల్లా నుంచి ఎంపికైన గడ్డం జగదీశ్వర్ ను శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీచర్స్ ఎంఎల్‌సీ మలక కొమురయ్య ఘనంగా సన్మానించారు. గురువారం హైదరాబాద్ లోని లక్డీకాపూల్ ప్రాంతంలో ఉన్న బిర్లా ప్లానిటోరియంలోని భాస్కరా ఆడిటోరియంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయుడిగా జగదీశ్వర్ అందించిన సేవలను కొమురయ్య కొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం కొండపలకల గ్రామానికి చెందిన జగదీశ్వర్.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో.. జిల్లా ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ గా రాణించారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో ఇంగ్లీష్ సబ్జెక్టుకు జిల్లా రిసోర్స్ పర్సన్ గా ఉన్నారు. రామగుండం మండలంలోని



దుర్గయ్యపల్లిలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయన ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్నారు. ప్రతిష్టాత్మకమైన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 అందుకున్న గడ్డం జగదీశ్వర్ కు జిల్లా స్థాయి అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు, స్నేహితులు అభినందనలు తెలిపారు. కవిత ఎపిసోడ్?లో కీలక పరిణామం.. హర్యానా ప్రాంతీయ పార్టీ వేదికపై కవిత ప్రత్యక్షం జగదీశ్వర్ గురించి టీచర్స్ ఎంఎల్‌సీ మలక కొమురయ్య మాట్లాడుతూ.. ఆయన ఇంగ్లీష్ సబ్జెక్టును.. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తారని తెలిపారు. ఆయన బోధనలు ఇన్నోవేటివ్ గా ఉంటాయని, టెక్నాలజీ బోధనా వ్యూహాలను పాటిస్తూ.. సబ్జెక్టులో విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వం వహిస్తారని కొనియాడారు. ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తూ.. తోటి టీచర్లను ప్రోత్సహిస్తారన్నారు. క్వాలిటీ ఎడ్యుకేషనల్ వ్యూహాలను అమలు చేయాలని, ప్రభుత్వం లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా విద్యా ప్రణాళికలు రూపొందించాలని కోరారని తెలిపారు. పదేళ్లు ప్రైవేటు స్కూళ్లలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన జగదీశ్వర్.. 26 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విశిష్ట సేవలు అందిస్తున్నారని చెప్పారు. జగదీశ్వర్ ఎక్కడ పనిచేసినా సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో, దృఢదీక్షతో ఉంటారని తెలిపారు. కరోనా సమయంలోనూ విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు, జూమ్ క్లాసులు నిర్వహించి జాతీయ స్థాయి కథల పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించారని, ఆయన ప్రోత్సాహంతో విద్యార్థులు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందుకున్నారని వివరించారు. కరోనా కాలంలో ఎన్.ఎం.ఎం.ఎస్. స్కాలర్షిప్ కోసం ఆన్లైన్ క్లాసెస్ నిర్వహించి స్కాలర్ షిప్ వచ్చే విధంగా శిక్షణ ఇచ్చి సఫలీకృతులయ్యారు. సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ కోర్సెస్ అస్సాం రాష్ట్రంలోనీ గౌహతి, హైద్రాబాద్, రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ లాంటి జాతీయ శిక్షణా కేంద్రాలలో ట్రైనింగ్ కొరకు ఎంపికయ్యారని తెలిపారు. మెట్రో విస్తరణను కేంద్రం ఆపడం లేదు.. కేంద్ర మంత్రితో కిషన్ రెడ్డి భేటీ గతంలో జగదీశ్వర్ మండల, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్, ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అవార్డ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రశంసలు, డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలామ్స్ మిషన్ " లీడ్ ఇండియా ఫౌండేషన్ "నేషనల్ లెవల్ బెస్ట్ టీచర్ అవార్డ్", నేషనల్ యూత్ ప్రాజెక్ట్ వారి "గురు దేవో భవ" అవార్డ్, త్రేతా యుగ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో

# శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానానికి తప్పిన ప్రమాదం

### 162 మంది ప్రయాణికులు సురక్షితం



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానానికి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. పైలట్ చాకచాక్యంగా వ్యవహరించడంతో 162 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ అవుతున్న ఇండిగోన విమానానికి పక్షి తగిలింది. దీంతో, వెంటనే అప్రమత్తమైన పైలట్.. ఎంతో చాకచక్యంగా విమానాన్ని ల్యాండింగ్ చేశాడు. దీంతో, పెను ప్రమాదం తప్పింది. ఈ విమానంలో 162 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలిసింది. పైలట్ సమయ స్ఫూర్తితో వీరంతా ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఎంతో సురక్షితంగా విమానం ల్యాండ్ అవడంతో అటు ప్రయాణికులతో పాటు ఎయిర్పోర్ట్ అధికారులు కూడా ఊపిరిపీల్చుకున్నారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

### స్వచ్ఛభారత్, మొక్కలు బిజెపి కార్యకర్తలు





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు వీరపట్నం మండల పరిధిలో కప్పాడు గ్రామంలో మండల అధ్యక్షుడు గోదాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది. ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా కప్పాడు గ్రామంలోని వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణలో చెట్లు నాటడం జరిగింది. నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తారీకు వరకు సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి హాజరు కావడం జరిగింది. పెద్దలు అర్జున్ రెడ్డి మాట్లాడుతూ అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన మహానుభావుడు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క కార్యకర్త దేశం కోసం ధర్మం కోసం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలని మార్గం నిదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, బాలశివుడు, సేవా పక్వాడ కన్వీనర్ రమేష్ చారి, మండల ఉపాధ్యక్షులు రమేష్, మహేందర్, కోశాధికారి రాజు, పార్టీ సీనియర్ నాయకులు నీట్టు బాలరాజు, విట్టల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎల్లయ్య, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అనిత శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం, గణేష్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్, బాలరాజ్, మల్లారెడ్డి, మధు, లింగస్వామి, యాదగిరి, కృష్ణ, రాఘవేందర్, సతీష్ వివిధ గ్రామాల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోయినపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కారం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఇటీవల కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో బోయినపల్లి ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో స్థానికులు విద్యుత్ సమస్యలను లేవనెత్తడంతో అధికారులు వెంటనే చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు డీఈ వేణుగోపాల్, ఏఈ మోనికా ఇతర అధికారులతో కలిసి బాపూజీనగర్, ధనలక్ష్మి కాలనీ, న్యూ సిటీ కాలనీ, పవన్ విహార్ కాలనీ ప్రాంతాలను పర్యటించి సమస్యలను పరిశీలించారు. లూజ్‌గా ఉన్న విద్యుత్ లైన్ల స్థానంలో కేబుల్ వైర్లు వేయనున్నట్లు డీఈ వేణుగోపాల్ ప్రకటించారు. అదనంగా, నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఒక రోజు ఒక గంట పరిశుభ్రతకు కేటాయిద్దాం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిశుభ్రత పరిసరాలపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. అందులో భాగంగా ఒక రోజు ఒక గంట సమయాన్ని కేటాయించి పరిసరాల పరిశుభ్రం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గం ఆరో వార్డు రామన్నకుంట పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి మొక్కలు నాటినట్లు స్థానిక నేతలు మల్లికార్జున్, జంపన ప్రతాప్, పాండు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్, బోర్డు సీఈవో మధుకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చెరువు పక్కన ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. పచ్చదనం పరిశుభ్రత పైన ప్రజల్లో అవగాహన కల్పించారు. వీధులను శుభ్రంపరిచే పారిశుద్ధకార్మికులతో కలిసి స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఆశపడితే మోసపోతారు జాగ్రత్త







### సైబర్ నేరాల వల్ల జాగ్రత్తగా ఉండాలి

### కేజేవీల్స్ తో రోడ్లను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు

### కమ్యూనిటీ కనెక్ట్ లో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్

**అక్షరవిజేత,పాపన్నపేట :** ఆశపడితే మోసపోతారు సైబర్ నేరాల వల్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని మెదక్ డివిజనల్ పోలీస్ అధికారి (డిఎస్పి) ప్రసన్నకుమార్ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో గురువారం తెల్లవారుజామున నిర్వహించారు. కమ్యూనిటీ కనెక్ట్ ద్వారా ప్రతి ఇంటినీ పోలీసులు తనిఖీలు నిర్వహించి,శాంతిభద్ర పరిరక్షణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతల కోసం జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు వంద మంది పోలీసులతో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించామని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సరైన పత్రాలు లేని 65 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. సరైన పత్రాలు ఉంటే వాటిని పోలీసు స్టేషన్ లో అందజేసి వాహనాలు తీసుకెళ్లాలని తెలిపారు. తనవి కానిపై ఆశపడితే మోసపోతారని, సమాజంలో వివిధ రకాల మోసాలు జరుగుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కేజ్ వీల్స్ తో రోడ్లన్నీ డ్యామేజ్ అవుతున్నాయన్నారు.కేజీ వీల్స్ రోడ్ల పై తిరుగుతే రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని, పబ్లిక్ ప్రాపర్టీ యాక్ట్ కింద వాహన యజమానులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి తో పాటు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలతో యువతను పెడతారి పెట్టిస్తున్నారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అలాగే బాలికలను ప్రేమ పేరుతో మోసాలు చేస్తే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, మెదక్ టౌన్ సిఐ మహేష్ తో పాటు ఎస్ఐలు శ్రీనివాస్ గౌడ్, శంకర్, ప్రవీణ్ రెడ్డి, రాజేష్ ,సత్యనారాయణ, హైమద్, నరేష్ పాటు స్పెషల్ పార్టీ పోలీసులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శరన్నవరాత్రోత్సవాలు



అమ్మవారిని దర్శించిన మాజీ ఎంపీ నామ

శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారం లో అమ్మవారిని దర్శించిన మాజీ ఎంపీ నామ.



అక్షర విజేత ఖమ్మం : ఖమ్మం కార్పోరేషన్, గుట్టల బజార్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయములో 49వ శరన్నవరాత్రోత్సవముల నాల్గవ రోజు ఉత్సవాలు గురువారం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు దేవ్యాలయ పాలకవర్గ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు దేవ్యాలయ అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, ఆలయ అర్చకులు నామకు ఘనస్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు నామకు గోత్ర నామాలతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు నామ తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట దేవ్యాలయ పాలకవర్గ సభ్యులు నాయకులు కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, యువత రేగళ్ల కృష్ణప్రసాద్, మందడపు మహేష్ తదితరులు ఉన్నారు.

# కూష్మాండా దేవీ- శ్రీ వనదుర్గాదేవి అలంకారంలో ఏడుపాయల అమ్మవారు









అమ్మవారికి కుంకుమార్చనలు - దర్శించుకున్న భక్తులు

సింగూర్ నుండి భారీగా నీటి విడుదలతో ఆలయం ముందు నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర

**అక్షరవిజేత,పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల పుణ్యక్షేత్రం లో దేవీశరన్నవ రాత్రుల మహోత్సవాలు వైభవోపేతంగా, దుర్గానామస్మరణలతో మారుమ్రోగుతూ భక్తితన్మయంతో జరుగుతున్నాయి. సింగూర్ బాగారెడ్డి ప్రాజెక్టు నుండి భారీగా 70 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఏడుపాయల ప్రధాన ఆలయం ముందు నుండి మంజీర ఉధృతంగా ప్రవహిస్తుంది. దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా నాల్గవరోజైన గురువారం ఉత్సవ మండపంలో కూష్మాండ దేవీ-శ్రీ దుర్గాదేవి అమ్మవారు అలంకారంలో పట్టువస్త్రంలో వన దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఉదయం ఆలయ రాజగోపురంలో ఉత్సవమూర్తి దుర్గాదేవి అమ్మవారికి, గోకుల్ షెడ్ లోని ఉత్సవ మండపంలో కూష్మాండ దేవీ అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితులు,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి పట్టువస్త్రం సమర్పించి, అమ్మవారికి కుంకుమార్చన విశేషాలంకరణ పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తుల పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. ఏడుపాయల్లో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలతో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.అమ్మవారికి సాయంకాల ప్రత్యేక పూజల అనంతరం రాత్రి భజనలు,భక్తి రసమయ గేయాలు భక్తులను అలరిస్తున్నాయి.

# డగ్స్‌ను తరిమికొట్టండి..



### డ్రగ్స్ నిందితులను కఠినంగా శిక్షిస్తాం..

### అమీన్పూర్ సీఐ నరేష్

### యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు..

### సిఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య..

### విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయికి ఎదగాలి..

### ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్...

### ఇష్ట కాలేజీ సదస్సులో వక్తలు





**అక్షర విజేత పటాన్చెరు :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మరియు మంజీర విజ్ఞాన కేంద్రం సంఘాల ఆధ్వర్యంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ పటేల్ గూడ లోని ఇష్ట కాలేజీలో గురువారం నాడు సదస్సు జరిగింది. ఈ సదసు కు ముఖ్యఅతిథిగా అమీన్ పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన హెచ్చరించారు, డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలు నాశనమైతాయని ఆయన అన్నారు, డ్రగ్స్ సంబంధించిన సమాచారం ఏమాత్రం ఉన్న పోలీసులకు చేరవేయాలని ఆయన సూచించారు. డ్రగ్స్ పట్ల ప్రభుత్వం కఠినంగా ఉందని, కఠినంగా శిక్షిస్తామని ఆయన అన్నారు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ మరియు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో డ్రగ్స్ ఒకటిని అన్నారు, డ్రగ్స్ కు అలవాటు పడితే మన జీవితాలతో పాటు కుటుంబంలో సభ్యులందరి జీవితాలు నాశనమవుతాయని అన్నారు, డ్రస్సుకు అలవాటు పడిన వాళ్ళ జీవితాలు మధ్యలోనే ఆగిపోతాయని వారు హెచ్చరించారు. డ్రగ్స్ నుంచి యువత విముక్తి పొందాలని, డ్రగ్సురహిత సమాజ నిర్మాణం కోసం అందరు పాటు పాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత దేశ అభివృద్ధికి సాధ్యం కావట్లేదని, దేశం ముందుకు పోదని వారు అన్నారు, డ్రగ్స్ కు అలవాటు పడితే ఆరోగ్యాలు క్షీణిస్తాయని , లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. కుటుంబాలు చిన్న బిన్నం అవుతాయని హెచ్చరించారు, ఆశయాలను సాధించలేరని అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు, డ్రగ్స్ అరికట్టడంలో విద్యార్థులు, యువత, సంస్థలు, సంఘాలు అందరూ కలిసి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, ఎం.వి.కె కన్వీనర్ అర్జున్, న్యాయవాది విజయ్, కాలేజి డీన్ ప్రవీణ్, ప్రిన్సిపల్ వాణి,సంసెన్, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు . పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి



**అక్షరవిజేత, పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత అమ్మవారిని గురువారం ఉదయం మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడుపాయల రాజగోపురంలోని ఉత్సవమూర్తి అమ్మవారికి సుహాసిని రెడ్డి కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. గోకుల్ షెడ్ లో దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉత్సవ మండపంలో కూష్మాండా దేవి అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి సుహాసిని రెడ్డి విశేషాలంకరణ పూజలు నిర్వహించారు.ప్రధాన అర్చకులు ఆర్ శంకర్ శర్మ తీర్థ ప్రసాదాలను సుహాసిని రెడ్డికి అందజేసి అమ్మవారి అనుగ్రహాన్ని అందించారు. ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు సుహాసిని రెడ్డిని ఘనంగా సత్కరించారు.



# స్నేహ సొసైటీ ఘనంగా బతుకమ్మ వేడుకలు







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ ప్రాజెక్టు లో పనిచేస్తున్న ఆయా కార్యక్రమాల సిబ్బంది తో కలిసి బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేంద్ర గుప్తా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదని ఇది దైవ భక్తితో కూడుకున్నదే కాదని బతుకమ్మ ఆడటం మహిళలకు ఎంతో ఆరోగ్యకరమని కాబట్టి మన పూర్వీకులు బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకతను ఇచ్చారని చెప్పారు. స్నేహ సొసైటీ తో నా అనుబంధం 30 ఏళ్ల నాటిదని ఆయన తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహ సొసైటీ కి వచ్చి స్నేహ సొసైటీ లోని దివ్యాంగ బాలలు, సిబ్బందితో కలవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. మహిళా మణులు ఎంతో సంతోషంగా సహజసిద్ధమైన రకరకాల రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు.. బతుకమ్మ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ ఆటను ఆడారు.దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి సి ద్దయ్య మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను పూజించే పండుగ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ లేదని అది తెలంగాణ ప్రత్యేక పండగానే తెలంగాణ సాంప్రదాయాలకు సాంస్కృతికి బతుకమ్మ ఒక ఉదాహరణ అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు తెలంగాణ సాంప్రదాయ పండుగైన బతుకమ్మను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారని తెలిపారు, జిల్లా పాలనయాత్రాంగానికి ప్రజలకు, మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. స్నేహ సొసైటీలో దివ్యాంగుల పాఠశాల సిబ్బంది, అందుల పాఠశాలలోని సిబ్బంది, టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న మహిళ సిబ్బంది బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ బతుకమ్మ ఉత్సవాల్లో స్నేహ సొసైటీ సభ్యులు టీ. వీరేశం, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు స్నేహ సొసైటీ వివిధ కార్యక్రమాల్లో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

# పురస్కారాల పులిపాటి





సామాజిక సేవకుడికి "జీ తెలుగు" అచీవర్స్ అవార్డ్

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందజేత



**అక్షర విజేత ఖమ్మం:-** ప్రతి కదలిక నిస్వార్థంతో కూడినదే అయితే గుర్తింపు దానంతట అదే వస్తుంది. పది మందికి సాయపడే మనసే ఉంటే ప్రశంశలు వాన జల్లులా కురుస్తాయి. సమాజంలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటూ విశిష్ట సేవలతో నాటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా "వాగ్దేవి" విశిష్ట సేవా పురస్కారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా "ఉత్తమ విద్యా సంస్థల అవార్డు"ను అందుకున్న ప్రఖ్యాత వ్యక్తి డాక్టర్ పులిపాటి ప్రసాద్ అమ్ముల పొదిలోకి మరో పురస్కారం వచ్చి చేరింది. సేవే శ్వాసగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పులిపాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ న్యూస్ ఛానల్ "జీ తెలుగు" అచీవర్స్ అవార్డును బహుకరించింది. హైద్రాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం సాయంత్రం "జీ తెలుగు" యాజమాన్యం ఈ పురస్కారాన్ని పులిపాటికి ప్రదానం చేసింది. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, సినీ దర్శకుడు హరి శంకర్, ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ నాగేశ్వర రెడ్డి, జీ తెలుగు చీఫ్ ఎడిటర్ భరత్ కుమార్ లు "జీ తెలుగు అచీవర్స్" అవార్డును పులిపాటి ప్రసాద్ కు బహుకరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, సినీ నటుడు, రచయిత తనికెళ్ళ భరణి, ప్లే బ్యాక్ సింగర్ మంగ్లీ, రికార్డ్ హెూల్డింగ్ మౌంటెనీర్ కళావత్ పూర్ణ పాల్గొన్నారు.

**సేవానిరతికి పురస్కారాలెన్నో.**

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ తెగువ చూపి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది మంది నిరుపేద ప్రజానీకానికి 10 లక్షలను వెచ్చించి నిత్యావసర వస్తువులు, మందులను పంపిణీ చేశారు. అలాగే తమ నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 72 మంది నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి 13 లక్షల మేర ఫీజులను తగ్గించడం, మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు. రాజకీయ అరంగేట్రం చేసిన తొలినాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్కారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన నిషేధాన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యను రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి చైర్మన్ గా సర్కారు నియమించింది. శ్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ గా ఎంపిక చేయగా ఖమ్మం జిల్లాలో ఈ గురుతర బాధ్యతను మోసే అవకాశం నాడు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది. మద్యపాన నిషేధ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించగా 2006%బ%పులిపాటి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టడం నాటి రాజకీయాల్లో సంచలనంగా మారింది. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో వినియోగదారుల భద్రతా మండలి రాష్ట్ర డైరెక్టర్గా పని చేసి అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఘనత పులిపాటికి దక్కింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న ఎన్టీఆర్ ఈ భద్రతా మండలికి చైర్మన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి డైరెక్టర్ గా వ్యవహరించారు. శాసనసభ స్పీకర్ గా పని చేస్తున్న శ్రీపాదరావు యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా జడ్జిలను ఈ మహెూన్నత కార్యంలో భాగస్వాములను చేసి ప్రజల్లో వస్తు కొనుగోళ్లు, వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాలను ఉవ్వెత్తున నిర్వహించారు. జన జాగృతి పేరిట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన, అపారమైన గుర్తింపు లభించింది. పులిపాటి ప్రసాద్ చైర్మన్ గా వనజీవి రామయ్య కన్వీనర్ గా జన జాగృతి పరిరక్షణ కమిటీని నియమించగా నాడు జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ వనజీవి రామయ్యతో మూడు దశాబ్దాల కిందటే కలిసి పని చేయడం ఆయన మరిచిపోలేని ఘట్టం. నాడు వనజీవితో కలిసి జిల్లా నలు మూలల్లో ఐదు లక్షల మొక్కలు నాటిన ఘనతకు గుర్తింపుగా "పర్యావరణ పరిరక్షణ విశిష్ట సేవా అవార్డు"ని నాటి ప్రభుత్వం పులిపాటికి బహుకరించించింది. రాష్ట్ర గవర్నర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అఫీషియల్ అవార్డును అందుకోవడం చరిత్రాత్మకం. పులిపాటి టిడిపిలో ఉన్నప్పటికీ ఆయన విద్యా సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం నాడు గొప్ప పురస్కారంతో గౌరవించడం విశేషం. జిల్లా కలెక్టర్ గా నాడు పని చేసిన శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా 2009లో రిపబ్లిక్ డే రోజున "ఉత్తమ ఎడ్యుకేషనలిస్ట్" అవార్డును పులిపాటి అందుకున్నారు. అలాగే 2019లో నాటి గవర్నర్ తమిళసై చేతుల మీదుగా హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో "మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు"ను ప్రసాద్ దక్కించుకున్నారు. ఆవేదికపై బిజెపి ఎంపీ బంగారు లక్ష్మణ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు కూడా ఉన్నారు. 2006 సెప్టెంబర్లో నాటి కాంగ్రెస్ డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలోనే "ఉత్తమ విద్యా సంస్థల అవార్డు"ను పులిపాటికి బహుకరించడం సంచలనం రేపింది. తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అవార్డును బహూకరించడం నిజంగా సంచలనమే మరి. ఉత్తమ విద్యా సేవలకు గుర్తుగా 2008 మేలో నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో జాతీయ స్థాయి "వాగ్దేవి విద్యా సంస్థల పురస్కారాన్ని" పులిపాటి అందుకున్నారు.

# దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి దీన్ దయాల్







అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దీన్ దయాల్ దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కొనియాడారు.గురువారం నగరంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న దివ్యాంగుల పాఠశాలలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ధన్ పాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ భారతదేశంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యాం ప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారీ వాజ్ పేయ్, లాల్ కృష్ణ అద్వానీ, నరేంద్ర మోడీ ఇలాంటి నాయకులు దేశాభివృద్ధికి కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ హైందవ రాష్ట్రానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మత మానవత వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర లాంటి పుస్తకాలు రాశారని, దీన్ దయాల్ ఉపాధ్యాయ సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు సంక్షేమం అందాలని ఆయన సూచించిన



అంత్యోదయ సిద్ధాంతమన్నారు. భగవంతుడు పిల్లల్లో కొంతమందిని అవయవ లోపంతో సృష్టిస్తాడని, దానికి కృంగిపోకుండా వారికి ప్రభుత్వము, స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న సేవలను ఉపయోగించుకొని వృద్ధిలోకి రావాలని ఆయన కోరారు. స్నేహ సొసైటీ నిర్వహిస్తున్న దివ్యాంగుల పాఠశాలలో విద్యాభ్యాసం చేసే దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు అన్నారు.ఈ కార్యక్రమానికి గౌరవాధ్యక్షుడు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం దీన్ దయాల్ దివ్యాంగజన్ రియాబిలిటేషన్ స్కీం ను ప్రవేశపెట్టి స్వచ్ఛంద సేవ సంస్థలకు నిధులను అందిస్తుందని ఆయన తెలిపారు. దివంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి సాధారణ పిల్లలతో సమానంగా ఎదగడానికి కృషి చేస్తున్న స్నేహ సొసైటీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఉత్తర మండల విద్యాశాఖ అధికారి వెంకట నారాయణ గౌడ్, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ ఎస్. సిద్దయ్య, కార్యవర్గ సభ్యులు వీరేశం, రమణారెడ్డి ల్యాబ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందరావు అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న అంద విద్యార్థులకు క్యాష్ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా దివ్యాంగ బాలలు సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు, అంద విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శుభకార్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి!



సేవా రత్న అవార్డు గ్రహీత బండారి సంతోష గంగాధర్!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు కూతురు ప్రత్యూష సారీ ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ,ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి సంతోష గంగాధర్ నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు స్వామి కాంగ్రెస్ నాయకులు బండారి ముత్యాలు , బండారి యాదగిరి బండారి శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నాగేష్.పిల్లి నరేష్. పిల్లి అంజయ్య. గొల్లపల్లి పెద్ద నరసన్న. మంగలి శ్రీను. బండారి సాయి కిరణ్. బండారి శ్రీకాంత్. గాండ్ల దాసు. మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేకర్ మాతృమూర్తి దశదినకార్యక్రమానికి

హాజరైన బి ఆర్ ఎస్. నాయకులు







**అక్షర విజేత కూసుమంచి:-** కూసుమంచి మండలం గోపాలరావుపేట గ్రామంలో అకాల మరణం చెందిన డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి ఇంటూరి భద్రమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి విగ్రహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, రామచంద్ర నాయక్, మండల పార్టీ సెక్రటరీ ఆసిఫ్, మల్లిదు వెంకన్న, బాలాజీ నాయక్, తదితర నాయకులు.

# రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల ను తన నివాసంలో కలిసిన తుంగతుర్తి ఎమ్మెల్యే



**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం నగరంలోని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కలిశారు.ఖమ్మం వచ్చిన ఎమ్మెల్యే ను రాయల నాగేశ్వరరావు తన నివాసానికి ఆహ్వానించారు.తన నివాసానికి వచ్చిన ఆయనకు రాయల నాగేశ్వరరావు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా గతంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ గా సామేలు పని చేయడం తో గిడ్డంగుల సంస్థ అంశాలపై వారు చర్చించారు.

# నవదుర్గ వైభవంలో మహాలక్ష్మి అవతారం ప్రత్యేక పూజలు



**అక్షర విజేత, గణపురం :** గణపురంమండలం ధర్మారావుపేట గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో దేవి శరన్నవరాత్రుల భాగంగా నాల్గవ రోజున గురువారం రోజునా నవ దుర్గ రూపాలలో ఒకటైన మహాలక్ష్మి రూపంలో అమ్మవారిని అలంకరణ చేసి అర్చకులు లంక కిషన్ శర్మ పూజలో కూర్చున్న దంపతులతో పూజ నిర్వహించడతో పాటు మహిళలచే సామూహిక కుంకుమ పూజ అభిషేకలు చేసారని నిర్వాహకులు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారని తెలిపారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాలమాకుల జంగయ్య



**అక్షర విజేత, చేవెళ్ల :** ఈనెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ పట్టణ కేంద్రంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 25వ జాతీయ మహాసభలలో సిపిఐ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాలమాకుల జంగన్న కి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు శు భాకాంక్షలు తెలియజేశారు

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత గా పాటించాలి

పిహెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష అన్నారు. గణపురం మండలంలోని అప్పయ్య పల్లి గ్రామంలో వైద్యాధికారిణి అనూష ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.జ్వర పీడితులను గుర్తించి వారికి రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జ్వర పీడితులు పెరుగుతున్నారని దగ్గుజలుబుతోబాధపడుతున్నారని అన్నారు. గ్రామాలలో ఇప్పటికే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నామని అనూష తెలిపారు.ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యురాలు నిహారిక , సూపర్వైజర్ రాజేశ్వరి,మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య, ఏఎన్ఎం రజిత, ఆశ పద్మ, సంధ్య లు పాల్గొన్నారు.

# నెరవేరిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ల కల

గోపాల్పేట - రేవల్లి -ఏదుల మండలాల నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ మంజూరు.

ప్రత్యేక దృష్టి సారించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఇందుకు సంబంధించి జీవో ఎంఎస్ నెంబర్ 112 జారీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెరుగుతున్న వ్యవసాయం, పంటల దిగుబడులను, అన్నదాతల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వనపర్తి నియోజకవర్గ పరిధిలో కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణం కోసం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు జారీ చేసింది. ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణంతో గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలంలోని అన్నదాతల ఇబ్బందులు తీరనున్నాయి. త్వరలోనే రిజర్వేషన్స్ ప్రాతిపాదికన ఈ మార్కెట్ యార్డుకు సంబంధించిన కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు జారీ చేసేందుకు సహకరించిన ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రులు వాకిటి శ్రీహరి కి, జూపల్లి కృష్ణారావు కి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చైతన్య జూనియర్ కళాశాలలో అట్ల బతుకమ్మ సంబరాలు




**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని జూనియర్ కళాశాలలో అట్ల బతుకమ్మ సంబరాలుఘనంగా కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు జరిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ పండుగ అని , దీన్ని తెలంగాణ ప్రజలు ప్రపంచములో ఎక్కడున్నా ఎంతో ఘనంగా జరుపుకుంటారు అని చెప్పారు. తెలంగాణ సంస్కృతి నీ ప్రతిబింబించే ఈ పండుగని తెలంగాణ ఆడపడుచులు ఆట పాటలతో జరుపు కుంటారు అని చెప్పారు. ఆ తరువాత కళాశాల విద్యార్థిని లు బతుకమ్మ పాటలతో, కోలాటం తో ఆడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్, వెంగళ హరిప్రసాద్,అధ్యాపక బృందం స్వప్న,జగన్,రాజేశం సతీష్, మౌనిక, రేఖ, వందన, లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యకు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఉద్యోగం

అభినందించిన నాయకులు, గ్రామస్తులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ధనసిరి ప్రకాష్ కూతురు ధనసిరి దివ్య పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించగలమని గ్రామీణ ప్రాంత మహిళలు కూడా ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చుని ధనసిరి దివ్య నిరూపించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన దనసిరి ప్రకాష్ కూతురు దివ్య ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఉద్యోగం సాధించింది. దీంతో విద్యావంతులు, మేధావులు దివ్య కు అభినందనలు తెలిపారు. దివ్య ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలి. తల్లిదండ్రుల కలలను సాకారం చేసినందుకు దివ్య ను, తల్లిదండ్రులను విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ ప్రముఖుల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

# ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అండ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పాలాభిషేకం




**అక్షరవిజేత,మధిర :** మధిర మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వారు గురువారం నాడు ఆర్ వి కాంప్లెక్స్ వద్ద రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి జడల అంజయ్య కు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగాహనుమంతరావుమాట్లాడుతూడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో ఎలక్ట్రిషన్ కష్టాలు చూసి లేబర్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమాను పెంచాలని ఆనాడు పోరాడి ఎలక్ట్రిషన్కు మేలు కలిగే విధంగా గురువారం రోజు లేబర్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమాను ఆరు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచడం జరిగింది అని తెలిపారు. మధిర ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంగం వారి ఆధ్వర్యంలో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి, తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అధ్యక్షుడు జడల అంజయ్యకు మధిర ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, సెక్రటరీ కె అప్పారావు, కోశాధికారి వి వెంకటేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి సత్యం, జాయింట్ సెక్రెటరీ ఆర్ నాగరాజు, ప్రచార కార్యదర్శి పి రఘు, మరియు కార్యవర్గ సభ్యులు ఎలక్ట్రిషన్స్ సోదరులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,రజతోత్సవ వేడుకలు







కష్ట కాలంలో ఉన్న మిత్రులను ఆదుకోవాలి

చెడు వేసనాలకు బానిసలు కారాదు

మీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి

విశ్రాంత ప్రిన్సిపల్ లు రామకృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం వికారాబాద్ జిల్లాలోని పరిగి గురుకుల బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1999-2000 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హిల్స్ వ్యూ రిసార్ట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపాల్ లు రామకృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి లు మాట్లాడుతూ, కష్టకాలంలో ఉన్న మిత్రులను ఆదుకునే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. గతంలో పరిగి గురుకుల ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానంలో ఉండడం సంతోషకరమని అన్నారు. మొక్క నాటిన తర్వాత పెద్ద వృక్షమై ఫలాలు అందించే స్థాయికి ఎదగడం ఎంత సంతోషాన్నిస్తుందో మీరందరూ ఉన్నత స్థానంలో ఉండడం మాకు అంతకంటే ఎక్కువ సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదనతో పాటు తమ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. సమాజంలో అత్యున్నత ధనవంతుడు ఎవరున్నారంటే ఆరోగ్యకరమైన వ్యక్తి అని అన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజంలో మంచి పేరును సంపాదించాలని అన్నారు. గతంలో కష్టపడి చదువుకున్నందుకే మీరు ప్రస్తుతం ఇతరులకు భవిష్యత్తు చూపగలిగే స్థానంలో ఉన్నారని అన్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు మనస్ఫూర్తిగా మాట్లాడుకోగలిగారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు భాగంగా దేవరకొండ పట్టణంలో టీటీడీ కళ్యాణ మండపంలో రక్తదానం శిబిరం....



**అక్షర విజేత,దేవరకొండ :** దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలో భాగంగా దేవరకొండ పట్టణంలో టిటిడి కళ్యాణమండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ తూటుపల్లి రవికుమార్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు తదుపరి దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ తూటుపల్లి రవికుమార్ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఏకాత్మ మానవవాదం ప్రవచించి..సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికే ప్రభుత్వ పథకాల్లో తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ విధానాన్ని రూపొందించి..ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి కి పటిష్ట పునాదులు వేసిన.. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ , కర్నాటి సురేష్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి ఎరిగి శెట్టి అనిత , బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్ యాదవ్, చెనమోని రాములు,అసెంబ్లీ కన్వీనర్ ఏటి, కృష్ణ దేవరకొండ మున్సిపల్ అధ్యక్షులు వస్కుల సుధాకర్ మండల అధ్యక్షులు వినోద్ చారి,సింకారు సైదా, పల్లా సురేందర్ రెడ్డి,రాము నాయక్, భూషరాజు భరత్, వలసాని రామలింగం,నాగిళ్ళ ఆంజనేయులు,గుండాల అంజయ్య, పబ్బు సైదులు,నేతళ్ళ వెంకటేష్, జల్దా గీతా రాణి,చండిశ్వర్, గంజి హరి, జల్దా భాస్కర్,రెడ్డి,శంకర్, తిరుపతి గౌడ్, ఎర్ర బిక్షపతి,బిక్కు, సహాదేవ్, నాగేంద్ర, సుమన్,కాసుల శంకరయ్య, సైదులు,ఉదయ్,హరి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల కు ప్రతిక బతుకమ్మ పండుగ



గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల కు ప్రతిక బతుకమ్మ పండుగ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 5 వ రోజు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బతుకమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలనే భగవంతుని గా కొలిచి పూజించే పండుగ బతుకమ్మ పండుగని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు. 9 రోజుల పాటు ఎంతో వైభవముగా బతుకమ్మ పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. పెద్ద ఎత్తున మహిళలు రంగు,రంగుల పూలతో పేర్చిన బతుకమ్మల తో ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కేంద్ర గ్రంథాలయం కార్యదర్శి బానోతు బాలమ్మ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి స్ఫూర్తి క్లబ్ చైర్మెన్ కోనా ఆండాళ్ళు, తన్నీరు ప్రమీల,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం శ్రవణ్ కుమార్, లైబ్రరియన్స్ వి శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంవి రంగారావు, కే విజయభాస్కర్, పి సృజన, తెలంగాణ రాష్ట్ర ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు నాయుడు, తెలంగాణ పెన్షనర్ల సంఘం నాయకులు పి. నాగేశ్వరరావు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం అంటే అంత చులకన బట్టి:సిపిఎం పార్టీ

వంద పడకల ఆసుపత్రి ప్రారంభం పట్ల ప్రభుత్వ మొండి వైఖరి...

వంద పడకల హాస్పిటల్ ప్రారంభించే వరకు సిపిఎం పార్టీ నిరంతర పోరాటాలు



**అక్షరవిజేత, మధిర :** ప్రజల ఆరోగ్యం అంటే అంత చులకనగా ఉన్నదా అని, వంద పడకల ఆసుపత్రి ప్రారంభించిన పోవడానికి తీరిక లేదా అని, సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అన్నారు. మధిరలో లో నిర్మించిన వంద పడకల ఏరియా హాస్పటల్ ను నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన కానీ నేటికీ ప్రారంభం కాలేదని దాన్ని వెంటనే ప్రారంభించాలని ఎంప్లాయిస్ కాలనీ వద్ద ఉన్న 100కు పడక హాస్పటల్ నుండి వైరా రోడ్, మెయిన్ రోడ్ మీదుగా పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్న కార్యదర్శి పడకంటి మురళి అధ్యక్షతన జరిగిన సభలోమడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ వంద పడకల హాస్పిటల్ పూర్తి అయిన కానీ నేటికీ ప్రారంభించకపోవటానికి గల కారణాలు తెలపాలని, మధిర ప్రాంత అభివృద్ధి అంటే విద్యలు కడితేనే డ్రైనేజీ ఏర్పాటు చేస్తానే అభివృద్ధి కాదని పేద మధ్యతరగతి ప్రజలకు కావలసిన నిత్యవసరమైనవి విద్యా వైద్యం లాంటివని అట్లాంటి వాటిలో ముఖ్యమైనది వైద్యం అని, ఆ వైద్యానికి సంబంధించిన హాస్పటల్ ప్రారంభించడానికి తీరిక లేదా అని ప్రశ్నించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగా ఎక్కువ ప్రజలు అనారోగ్యంతో డెంగ్యూ మలేరియా లాంటి భయంకర వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అట్లాంటి వైద్యాన్ని ప్రైవేటు హాస్పటల్ ద్వారా పొందలేక చాలామంది ప్రజలు మరణిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు చేపట్టే ప్రజా సంక్షేమాల డబ్బులు ప్రజల ద్వారా సేకరించినవే అని ఆనాడు టిఆర్ఎస్ పార్టీ అయినా, నేడు కాంగ్రెస్ పార్టీ అయినా అది ప్రజా ధనమేనని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నేటికీ పేద ప్రజల కోసం జాగా భూమి గానీ, ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఆనాటి సిపిఎం పార్టీ ప్రతినిధులుగా ఉన్న బోడెపుడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నరసయ్య కృషితో ఇళ్ళ జాగాలు, ఇల్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఆనాడు బోడెపుడి గ కృషితో సృజల స్రవంతి త్రాగునీరును గ్రామాలకు అందించడంతోపాటు, సాగరకాల ద్వారా పంట పొలాలకు నీళ్లు అందించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఇప్పటికైనా పేద మధ్యతరగతులకు ఉపయోగపడే బాధపడకల ఆసుపత్రిని ప్రారంభించాలని పేదలకు అవసరమైన ఇండ్లు ఇళ్ల స్థలాలు అందించాలని, విద్యా వైద్యంతో పాటు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు,వంద పడకల హాస్పిటల్ లో ప్రారంభించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మహిళల్లో బతుకమ్మ ఆడి నిరసన తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పటల్ సూపర్నెంట్ కనక పూడి అనిల్ కి వినపత్రాన్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరావు, దివ్వల వీరయ్య, శీలం నరసింహారావు, మధిర ఎర్రిపాలెం మండల కార్యదర్శిలు మందా సైదులు మద్దాల ప్రభాకర్, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు పాపినేని రామ నరసయ్య పట్టణ కమిటీ సభ్యులు పుచ్చకాయల కిషోర్, సుకూర్ పెంటి వెంకటరావు, అనుమల భాస్కరరావు, తాళ్లూరు ఆంజనేయులు, మీరా ఖాన్, సాంబయ్య, అప్పల శ్రీనివాసరావు, మల్లాచారి, ఓట్ల శంకర్రావు, నాయుడు శ్రీరాములు, వడ్రానపు మధు, పట్టణ మండల కమిటీల సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నివాళులు అర్పించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**అక్షరవిజేత,షాద్నగర్ :** అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో చిత్రపటానికి బీజేపీ నాయకుడు గూడూరు నారాయణ్ రెడ్డి కార్యకర్తలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ"పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రవేశపెట్టిన అంత్యోదయ సిద్ధాంతం అంటే చివరి మనిషి ముందుకు రావడం. పేదలు, బలహీన వర్గాలు, గ్రామీణ ప్రజలు, కూలీలు, రైతులు లాంటి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించడం ఆయన కల. నేటి రాజకీయాలకు ఆయన చూపిన దార్శనిక ఆలోచన స్ఫూర్తి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉపాధ్యాయ్ స్ఫూర్తితోనే వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రతిపాదించారు. పేదల కోసం ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, జనధన్, పీఎం%-%ఆవాస్, పీఎం%-%కిసాన్, డిజిటల్ ఇండియా వంటి అనేక పథకాలు అంత్యోదయ ఆలోచనకు ఆచరణ రూపాలు. ఉపాధ్యాయ్ ఏకాత్మ మానవవాదం మన దేశానికి ప్రత్యేకమైన ఆర్థిక%-%సామాజిక మార్గదర్శక తత్వం. ఇది కేవలం సిద్ధాంతం కాదు, సమాజానికి సమగ్ర అభివృద్ధి అందించే ఆచరణాత్మక మంత్రం. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే మన దేశం నిజమైన అర్థంలో సమగ్ర, సమానతా సమాజంగా రూపుదిద్దుకుంటుంది. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి మనకు ఒక స్మరణ దినం మాత్రమే కాక, ప్రేరణా దినం కూడా. ఆయన ఆలోచనలను ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజా ప్రతినిధి జీవితంలో ఆచరణలో పెట్టడం ద్వారానే దేశం ముందుకు సాగుతుంది" అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.

# సీతాయిపేట్ లో అట్టహాసంగా ఇందిరమ్మ గృహ ప్రవేశాలు







## ప్రారంభోత్సవాలు చేసిన రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. వేద బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా పూజలు జరిపించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన మానస, స్వరూప, నిశాంత్, సాయిరాం, గంగాధర్ లను వారి కుటుంబ సభ్యులతో కలిసి గృహ ప్రవేశాలు చేయించారు. రూరల్ నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరమ్మ గృహ ప్రవేశాలు కావడంతో ఎమ్మెల్యే భూపతి రెడ్డి లబ్ధిదారులకు తన తరపున స్వయంగా నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ లు లబ్ధిదారులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో సొంతింటి కల సాకారం చేసుకోగలిగామని లబ్ధిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కాగా, లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో బిల్లులు అందాయా? ఇంటి నిర్మాణం విషయంలో అధికారులు తోడ్పాటును అందించారా? అని కలెక్టర్ లబ్ధిదారులను ఆరా తీశారు. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్ధిదారులు కూడా త్వరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి ఇళ్లను కట్టుకోవాలని, అనవసర



ఆర్భాటాలకు పోయి అప్పుల పాలు కాకూడదని కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంచితనానికి మారుపేరు ఎమ్మెల్యే మెగా రెడ్డి

## డెఫ్ అండ్ డెం అమ్మాయికి మిషన్ కోసం రూ.7లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే.

### మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

### 25 రోజుల్లో రూ. 7లక్షల ఎల్ఓసిలు.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** మంచితనానికి మారుపేరు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యలు నిరంతరం పరితపిస్తూ నిస్వార్థ నాయకుడు పేదలంటే ప్రాణం ఇచ్చే ప్రజా సేవకుడు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మెగారెడ్డి తూడి మరోసారి తన మంచితనాన్ని మానవత్వాన్ని చాటుకున్నారు.గత నెల రోజుల క్రితం వనపర్తి పట్టణం రాయి గడ్డలోని నందమోని బాలరాజు కుమార్తె రేవతి వివాహానికి హాజరయ్యారూ.ఈ సమయంలో పెళ్లి కుమార్తె రేవతి పుట్టుక నుంచి డెఫ్ ఫ్ అండ్ డెం బాధితురాలు అని తెలుసుకున్నా ఆయన మనస్సు చెల్లించిపోయింది.తాను మాట్లాడే మాటలు వినలేకపోయినా ఆ పెళ్లికూతురుకు తన వంతు సహాయంగా ఆమెకు కావలసిన మిషన్ను ఎంత విలువైన సరే ఇప్పిస్తానని మాట ఇచ్చారు.అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎమ్మెల్యే కేవలం నెల రోజుల్లో అత్యాధునిక "కాక్లేర్ ఇంప్లాంట్" మిషన్ కు సంబంధించి రూ.7లక్షల విలువైన ఎల్ఓసి నీ మంజూరు చేయించారు.కొత్తగా పెళ్లి చేసుకున్న తన కుమార్తె ఎదుటివారి మాటలు వినలేక పోవడం వల్ల తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటుందనీ ప్రతిక్షణం కుమిలి పోతున్న తమకు భగవంతుడు రూపంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి 7లక్షల రూపాయల ఎల్ ఓ సి నీ మంజూరు చేయించడం పట్ల కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా.రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ కిఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాలుగవ రోజు ఘనంగా

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

### కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు దుర్గామాతకు ప్రత్యేక పూజలనుశాస్త్రోక్తంగాఅర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతోప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం దుర్గామాత కాత్యాయని దేవి రూపంలోపూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.

# చిట్ ఫండ్ అధినేత, న్యాయవాది ప్రణీత్ రెడ్డి మృతి



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ పట్టణానికి చెందిన హనుమాన్ చిట్ ఫండ్ అధినేత, న్యాయవాది ప్రణీత్ రెడ్డి ఉదయం గుండెపోటుతో మరణించారు. భగీరథ కాలనీలో నివాసముంటున్న ప్రణీత్ రెడ్డి అనారోగ్య పరిస్థితులు మృతి చెందడంతో సన్నిహితులు బంధువులు మిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రణీత్ రెడ్డి మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మొదట క్రిస్టియన్ కాలనీలో నివాసం ఉండే ప్రణీత్ రెడ్డి ఆ తర్వాత భగీరథ కాలనీలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఆయన తండ్రి పాఠశాలలో ఉద్యోగ పని చేశారు ప్రణీత్ తల్లి వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ప్రణీత్ రెడ్డి మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేస్తున్నారు..

# స్వచ్ఛా హి సేవా

## పరిశుభ్రంగా మారిన చింతలపూడి



**అక్షరవిజేత., ఏలూరు:-** స్థానిక చింతలపూడి ప్రభుత్వా డిగ్రీ కళాశాలలో ఎన్సిసి యూనిట్ ఆధ్వర్యంలో 19వ ఆంధ్ర బెటాలియన్ ఏలూరు కమాండింగ్ అధికారి వారి ఆదేశాల ప్రకారం స్వచ్ఛ-హి-సేవా కార్యక్రమాన్ని 25.09.2025 నా సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది ఎన్సిసి విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను, కళాశాల పరిసరాలను, చింతలపూడి ప్రధాన రహదారిని శుభ్రం చేశారు. ప్ల కార్డులు ప్రదర్శన ద్వారా గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం కల్పించారు. కళాశాల ఎన్సిసి అధికారిని లెఫ్టినెంట్ జి జీవన మౌనిక మాట్లాడుతూ అక్టోబర్ 2 న జరగబోయే జరగబోయే స్వచ్ఛభారత్ దివాస్ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 17 నుంచి అక్టోబర్ రెండు వరకు ప్రతిరోజు భారత ప్రధాని సూచనలు మేరకు దేశవ్యాప్తంగా ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథ్ అనే నినాదంతో మన పరిసరాలను శుభ్రం చేసుకోవాలని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి జీవితంలో దినచర్యగా మారాలని తద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందగలమని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో 20 మంది ఎన్సిసి క్యాడెట్లు, కళాశాల విద్యార్థులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సోమపొంగు సుజనకుమార్ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే, బొల్లం మల్లయ్య యాదవ్




**అక్షర విజేత మునగాల:-** మునగాల మండల పరిధిలోని విజయ రాఘవపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ సోమపంగు సైదులు కుమారుడు సోమపొంగు సుజనకుమార్ యాక్సిడెంట్ వల్ల అకాల మరణంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లిఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్ మునగాల మండల అధ్యక్షుడు తొగరు రమేష్ ,కోలా ఉపేందర్,నాగిరెడ్డి ,ఎల్పీ రామయ్య , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2025-2028 సం. నకు ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఎన్నికల నిర్వహణ...





**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ డివిజన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘంనకు 2025-2028 మూడు సంవత్సరాల కాలమునకు ఎన్నికలు జిల్లా అధ్యక్షులు జి.వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్ల శ్రీశైలం, ఆంజనేయులు ఆధ్వర్యములో తేది 26-09-2025 నాడు ఉదయం 10.30ని లకు నిర్వహించబడును కావున సభ్యులందరు సకాలమునకు మన సంఘ సేవాసదనమునకు వచ్చి ఎన్నికలలో పాలుగోనగలరని గురువారం జరిగిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి తెలియజేసినారు. కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు, సభ్యులు అధిక సంఖ్యలో పాలుగోని ఎన్నికలను విజయవంతం చేయగలరని కోశాధికారి కోరినారు.ఈ సమావేశంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,శ్రీమతి పడమటి శాంత కుమారి,కార్యనిర్వాహక కార్యదర్శులు మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, గంధం వసంత, ప్రచారకార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, ఆడిటర్ వనం బుచ్చయ్య, కాశమోని చెన్నయ్య, సభ్యులు పాలుగోన్నారు.

# ఇల్లంతకుంట పేరుకే పెద్ద మండలం అభివృద్ధి లో శూన్యం

## సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో గురువారం సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఇల్లంతకుంట పేరుకే పెద్ద మండలం అభివృద్ధి లో శూన్యం,ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మండలం అభివృద్ధి చెందడం లేదన్నారు,అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత స్వార్థ రాజకీయాలకు బానిసలుగా మారుతూ ప్రజా సమస్యలను విస్మరించడం సరైంది కాదన్నారు,రానున్న రోజుల్లో స్వార్థ రాజకీయ నాయకులను ప్రజలు నమ్మి ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు,మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ ఇల్లంతకుంటలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దసరా పండగా సందర్బంగా లబ్ధిదారులకు వెంటనే పంపిణి చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలనీ డిమాండ్ చేస్తూ,లేని యెడల పెద్ద ఎత్తున లబ్ధిదారులను, ప్రజలను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామణి హెచ్చిరించారు.

# దశదిన కర్మకు హాజరైన ఆదిత్య రెడ్డి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ తమ్ముడు కమ్మరి సుధాకరా చారి దశదిన కర్మకు హాజరైన వనపర్తి నియోజకవర్గ నాయకులు ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి సుధాకరా చారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .సుధాకరా చారి లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.కుటుంబ సభ్యులకు ఏ సహాయ,సహకారాలు కావాలన్నా నేను ఉంటా అని ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్. దేవన్న యాదవ్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ , వనపర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బి .కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంట్ల రవి, ఆసిఫ్ , నందిమల్ల సందీప్ , ఇమ్రాన్ పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,కాలనీవాసులు పాల్గొన్నారు..

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



**అక్షర విజేత మరిపెడ :** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో 5 వ రోజు అట్ల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సమక్షంలో వైద్య సిబ్బంది అందరు అట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపెర్వైసర్స్ ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మి కుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షణలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు






**అక్షర విజేత యాదాద్రి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి గిరి ప్రదక్షణకు గురువారం రోజున విచ్చేసిన మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుకు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు అనతరం లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని వేద పండితులు ఆశీర్వచనం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దేశాపతి క్యామ మల్లేష్ బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలక

## ఘనంగా అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం.

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లే శ్రీనివాసులు,



**అక్షర విజేత వనపర్తి ప్రతినిది :** వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం ను,ఘనంగా తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ అసోసియేషన్ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి రోగి ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైందని, వారు అందించే ఔషధాలు కేవలం మందులు కాక, ప్రజల ఆరోగ్యానికి జీవనదాయకమైన మార్గమని వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లే శ్రీనివాసులు, ఫార్మసిస్టులు ప్రజలకు దగ్గరగా ఉండి వారి ఆరోగ్య అవసరాలు తీర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, ఆరోగ్య వ్యవస్థలో వారు వెన్నెముకలుగా నిలుస్తున్నారని అన్నారు. డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డా. బి. శ్రీనివాసులు , ఫార్మసిస్టులు కేవలం మందులు అందజేయడమే కాకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, రోగాల నియంత్రణలో విశేషంగా తోడ్పడుతున్నారని ప్రశంసించారు.జిల్లా ప్రోగ్రాం అధికారి డా. సాయినాథ్ రెడ్డి , డా. రామచంద్ర రావు, డా. పరిమళ గారు కూడా ఫార్మసిస్టుల సేవలను కొనియాడుతూ,సమాజ ఆరోగ్యానికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, వక్తల ఉపన్యాసాల అనంతరం, తమ తమ పరిధిలో విశిష్ట సేవలందిస్తున్న ఫార్మసీ అధికారులకు ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు అందజేసి గౌరవించారు.జిల్లా ఫార్మసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కురుమూర్తి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణలో మీ అందరి సేవలు చిరస్మరణీయమైనవి. ప్రతి ఫార్మసిస్టు ఆరోగ్య బాటలో వెలుగునిచ్చే దీపంలాంటి వారు. మీ సేవలు మరింత విస్తరించి, భవిష్యత్తులో సమాజం ఆరోగ్యవంతంగా ఉండాలని కోరుకుంటున్నానుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ కాలనీలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## శాకంబరీ దేవి అలంకరణలో అమ్మవారి దివ్య దర్శనం

### ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన కాలనీ మహిళలు

**అక్షర విజేత షాద్నగర్ :** గాంధీనగర్ కాలనీలో కట్టెల వేణు గోపాల్ ఆధ్వర్యంలో చైతన్య యూత్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న ఈ తరుణంలో నాలుగవ రోజు అమ్మవారు అన్ని రకాల కూరగాయలతో అలంకృతమై శాకాంబరీ దేవిగా దివ్యదర్శనమీయగా గాంధీనగర్ కాలనీకి చెందిన మహిళా మణులు ఉల్లాసంగా ఉత్సాహంగా, నియమనిష్టలతో భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని శాకంబరీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆదిపరాశక్తి రూపమైన శాకంబరీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం పట్ల మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తూ అమ్మవారి అనుగ్రహం వలన అందరి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమాలలో మహిళా మణులు అందరితోపాటు కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

# శ్రీ కాత్యాయని దేవి గా దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 4 రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో గురువారం శ్రీ సంతోషిమాత అమ్మ వారు శ్రీ కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కాత్యాయని దేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజ లు నిర్వహించారు. చండీ హెూమం, రుద్ర హెూమం, బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి పారాయణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, దేవరశెట్టి సోమయ్య,గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్ ,కక్కిరేణి పద్మ, బ్రాహ్మణపల్లి దేవి దత్తు,నూక ముత్యాలమ్మ, బ్రాహ్మ0డ్లపల్లి నాగమణి, బ్రాహ్మణపల్లి శోభ, కర్నాటి సూర్య కళ , గుడుగుంట్ల శోభారాణి,ఓరుగంటి కనకరత్నం, యామా పద్మజ, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ విద్యార్థినిల ఎంపిక



**అక్షర విజేత ఇల్లంతకుంట :** కబడ్డీ అసోసియేషన్ 35 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట మాడల్ స్కూల్(ఆదర్శ పాఠశాల) విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జీ గంగాధర్ , ఫిజికల్ డైరెక్టర్ మామిడి శ్రీనివాస్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బాలికల విభాగంలో 10వ తరగతి చదువుతున్న కే శ్రీనిజ(వల్లంపట్ల),ఎం నిత్య(సోమారంపేట), పి వైష్ణవి(సిరికొండ)లు ఎంపికైనట్లు వారుతెలిపారు.ఈ నెల 18 న, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి, ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండల కేంద్రంలో జరుగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపిపారు. ఎంపికైయిన విద్యార్థులను అమ్మ ఆదర్శ కమిటి చైర్ పర్సన్ గాదే పద్మ, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# విద్యార్థిని అభినందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్....



**అక్షర విజేత, దేవరకొండ :** మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో అర్హత సాధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్నాటి రవికుమార్ కూతురు కర్నాటి తస్యశ్రీ నీ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. అనంతరం తస్యశ్రీ ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఉన్నత విద్యలో రాణించాలని ఆయన కోరారు. విద్యార్థులకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ వడత్య బాలు, తదితరులు ఉన్నారు.

# అమ్మ వారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

సోలిపూర్ భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రవీందర్ యాదవ్

హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం



**అక్షర విజేత, షాద్ నగర్ :** షాద్ నగర్ మున్సిపాలిటీ సోలిపూర్ లో శ్రీ భవాని మాత దేవాలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని, అమ్మ వారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజాలందరిపై ఉండాలని అన్నారు. గ్రామదేవతలను పూజించడం, ఆరాధించడం మన హిందూ సంస్కృతి ఆనవాయితీని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ఆరాధించాలని, నేటి తరం యువత హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానిక నాయకులు, ప్రజాలు మాజీ ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా, చందు నాయక్, వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, కిరణ్ గౌడ్, రమేష్ యాదవ్, చందర్, నందు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల పనితీరును మరింతగా మెరుగుపర్చాలి









కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

ధర్పల్లి సీ.హెచ్.సీ, తహసీల్దార్ కార్యాలయాలు తనిఖీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మరింతగా మెరుగుపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోస%శీ% స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీ.హెచ్.సీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని పరిశీలించారు. ఈ శిబిరంలో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శిబిరాల గురించి ముందుగానే అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, ప్రత్యేక వైద్యులు పాల్గొనే ఈ శిబిరాలకు తరలించాలని అన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు. మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అవసరం ఉన్న వారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తీరును పరిశీలించారు. 2002 ఓటరు జాబితాతో కొత్త ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని తహసీల్దార్ టి.శాంతకు సూచించారు. తప్పిదాలకు తావు లేకుండా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలక్టోరల్ టేబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్దిష్ట గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# షాబాద్ మండలంలోని అన్నదాన కార్యక్రమం చేయించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి దంపతులు









గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

**అక్షర విజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** దేవీ నవరాత్రులలో భాగంగా షాబాద్ మండల కేంద్రంలో గల దుర్గ మాత అమ్మవారికి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ శ్రీ ఎలిగంటి మధుసూదన్ రెడ్డి శ్రీమతి ఎలుగంటి కవిత మాసం రెడ్డి దంపతులు మరియు కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదన చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ముద్దేం గూడెం ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, నాయకులు రాహుల్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, జిట్టి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, గౌరీశ్వర్, అంజిరెడ్డి, ప్రశాంత్, రాఘవేందర్, సాయి, ప్రభాకర్ రెడ్డి కిషోర్, సూర్య, రాజేందర్ రెడ్డి, రమేష్, కిషోర్ నాయక్, రాఘవేంద్ర స్వామి, సందీప్ గౌడ్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రఫీ మరియు అమ్మవారి భక్తులు

# "స్వస్త్ నారి ,సశక్త్ పరివార్ అభియాన్"



మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక వైద్య శిబిరం





**అక్షర విజేత మెంటాడ :** మహిళల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపట్టిన స్వస్థ నారి, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోపెద మేడపల్లి గ్రామంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా కార్యక్రమంలో మహిళలు, అంగన్వాడి సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలతో ఆరోగ్య సాక్షరతపై ప్రతిజ్ఞ చేశారు.చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం ఎంత ముఖ్యమో దాని ద్వారానే బలమైన కుటుంబాలు ఏర్పడతాయని అన్నారు.తమ ఆరోగ్యానికి నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు, సేవలు అందించారు, ముఖ్యంగా అ సంక్రమిత వ్యాధులైన రక్తపోటు, మధుమేహం వంటి వాటికోసం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అలాగే మహిళలకు ఎక్కువగా ప్రభావితం చేసే నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిని గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సరైన పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. యుక్త వయసులో ఉన్న బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. సరైన ఆహారపు అలవాట్లపై సలహాలు, సూచనలు ఇచ్చారు. టీబీ వ్యాధిని గుర్తించడానికి పరీక్షలు చేశారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై కౌన్సిలింగ్ ఇచ్చారు వృద్ధులు ఆరోగ్య సమస్యల కోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మేడపల్లి ఎంపిటిసి రెడ్డి ఎర్రి నాయుడు, వార్డ్ నెంబర్ బొడ్డు బుచ్చయ్య, పి హెచ్ ఎన్ సీతాదేవి , సూపర్వైజర్, ఉదయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్, రవి, సుధా, మెడికల్ సిబ్బంది మరియు అంగన్వాడి సిబ్బంది, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పథమ చికిత్స తో సెప్టిక్ నీ తగ్గించిన, ఆర్.యం. పి,వైద్యుడు కృష్ణ






**అక్షర విజేత బోథ్ ప్రతినిధి.** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలము లోని, భూతాయి బి,గ్రామానికి చెందిన దహిపాలే విమల బాయి, అనే మహిళ ను,ఆషాఢ ఏకాదశి లో పండర్ పూర్, వెళ్ళారు.అక్కడ తొక్కిసలాట లో కాలు కు గాయం,కావడం తో, అదీ కాస్త, ఇంఫెక్షన్ అయి, సెప్టిక్ గా మారడం తో ,వాళ్ళ తనయుడు బాలాజీ,అదిలాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో లో ఆపరేషన్ చేయించారు. అమె కు డ్రెస్సింగ్ కు చాలా ఇబ్బందిగా మారడం తో ఆర్. యం. పి వైద్యుడు డాక్టర్ కృష్ణ, గాయాన్ని నయం చేశారు.

# ఉరి వేసుకుని ఒకరు, ప్రయాణిస్తున్న ఆటో నుండి క్రిందపడి మరొకరు మృతి

గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్





**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల పరిధిలోని అలాగే మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో వేరువేరుగా సంఘటనలతో మృతి చెందిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై నరేష్ వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన దేవరపాకు రామచంద్రి (41)24-9-2025 రోజున సాయంకాలం 4:30 గంటల సమయంలో ఆర్థిక ఇబ్బందుల వలన తన వ్యవసాయ పొలంలో ఉరివేసుకొని చనిపోయాడు. గురువారం రోజు భార్య విజయ (37) ఫిర్యాదు మేరకు కేసు చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడం అయినదని. అదేవిధంగా మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో గురువారం ఉదయం తన భర్త సుమారు 7:30 గంటల ప్రాంతంలో జయన్న తిరుమలపురం గ్రామం నుండి వనపర్తి జిల్లా కేంద్రానికి వెళ్లడం కోసం రేమద్దుల నుండి వస్తున్న ఫాల ఆటో %ూ 33 ు% 1455 ఎక్కి వనపర్తికి వెళుతుండగా మార్గం మధ్యలో మున్ననూర్ గ్రామంలోని మూలమలుపు దగ్గర ఆటో డ్రైవర్ రాకాసి మనోహర్ రెడ్డి అజాగ్రత్త నడపడం వల్ల ఆటోలో నుంచి కిందపడి తలకు వెనుక వైపున బలమైన గాయమైనది వెంటనే అతనిని అదే ఆటోలో ఎక్కించుకొని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు చెక్ చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి తీసుకెళ్లమని తెలిపారు. హైదరాబాద్కు తీసుకుపోవుచుండగా మార్గం మధ్యలో చనిపోయాడు. ఇట్టి విషయం గురించి భార్య కావలి యాదమ్మ (40) చేయడం జరిగిందని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు

# బతుకు నేర్పేది బతుకమ్మ






## తెలంగాణ తల్లి చేతిలోకి బతుకమ్మ రావాలంటే మళ్ళీ కేసీఆర్ రావాలి

## మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బతుకు నేర్పేది బతుకమ్మ అని మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మైటీ ఫంక్షన్ హాల్ లో కోట్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందనీ, బతుకమ్మ పండుగ మనసులని కలిపే వేదిక, సమాజాన్ని ఆధ్యాత్మికతతో నింపి ఆరోగ్యంగా ఉంచే ఒక ప్రక్రియ అని అన్నారు పూలు, ఆకులతో అలంకరించి, వలయంలో తిరుగుతూ, చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ ప్రకృతి దేవతను ఆరాధించడం అనేది మనమంతా ప్రకృతిలో ఒక భాగమే అని చెప్పే గొప్ప సంస్కృతి అని కొనియాడారు. మహిళ తన జీవితంలో ఆనందం, వేదన, ఆకాంక్ష, ప్రార్థన అన్నింటినీ కలిపి ఆ భావాన్ని బతుకమ్మ పాటలో తెలుపుతుందనీ,తెలంగాణ ప్రజలకు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ, అట్లాంటి బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలకు ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ఇందిరమ్మ కు తెలంగాణ కు ఏమిటీ సంభందమని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు బతుకమ్మ చీరలు అని తీసేసి ఇందిరమ్మ చీరలు అని పెట్టుకున్నారు, రానున్న రోజుల్లో బతుకమ్మ పండుగకు బదులు ఇందిరమ్మ పండుగ అంటారేమో? అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేనున్నాను అని... మాజీ ఎంపీ నామ భరోసా

## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ.




**అక్షర విజేత ఖమ్మం:** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని ఖమ్మం అసెంబ్లీ, పాలేరు నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించిన నామ పదవి వున్నా లేకున్నా మీకు నేనున్నాను అనే భరోసా కల్పించారు. అందులో భాగంగా కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి తో కలిసి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు. తర్వాత సింగరేణి మండలం సీతారాంపురం వాసి మన్నేటి జనార్దన్ మృతి చెందారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ రాపర్తి నగర్‌లోని ఆయన కుమారుడు మన్నేటి నాగేశ్వరరావు స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి తండ్రి మృతి పట్ల నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బెల్లంకొండ శ్రీనివాస్, కొడగంటి ఆంజనేయులు, మాటి రవి, కే ప్రమోద్, వై బాలాజీ, సంపత్, ఎస్ కృష్ణ కే పూర్ణ, రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తర్వాత ఖమ్మం మమత రోడ్ ఇటీవల మృతి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు దొంగల కోటయ్య స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. వారి కుమారుడు, సీపీఎం పార్టీ ఖానాపురం హవేలీ కార్యదర్శి తిరుపతిరావు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం కోటయ్య చేసిన సేవలను, తన సిద్ధాంతం పట్ల ఆయన చూపిన కట్టుబాటును నామ కొనియాడారు. నామ తో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, బాణాల వెంకటేశ్వర్లు, వాకదాని కోటేశ్వరరావు, భూక్య జ్యోతి, చిత్తారు ఇందుమతి, సిపిఎం నాయకులు గాలి వెంకటాద్రి, జట్ల ఆనందరావు, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, ధనియాకుల నాగేశ్వరరావు,కోరిన్ని వెంకటేశ్వరరావు, తోట నాగరాజు, పందుల నాగమణి, తిప్పర్తి నరసింహారావు, నర్వనేని పురుషోత్తమరావు, పోతురాజు వెంకటి, పిన్నింటి శ్రీనివాసరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత సింగరేణి విశ్రాంతి ఉద్యోగి గడిపూడి సుధాకర్ భార్య జమున రాణి మృతి పట్ల గొల్లగూడెం రోడ్‌లోని వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అదే విధంగా ఐదవ డివిజన్‌లో టీడీపీ సీనియర్ నాయకుడు కోయ శ్రీనివాసరావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నాయకులు కోలేటి రాధాకృష్ణ, తొట్టె కొమరయ్య, పంతంగి వెంకటేశ్వర్లు, కొండపర్తి వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్, యల్లంపల్లి హనుమంతరావు, పైడిపల్లి మహేష్ బిల్లగిరి వెంకటేశ్వర్లు, పెంట్యాల వెంకయ్య పాల్గొన్నారు. అనంతరం రఘునాథపాలెం క్రాస్ రోడ్ ప్రగతి ఫ్రైడ్ అపార్ట్‌మెంట్ వాసి సిరిపురపు వెంకటనరసయ్య మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు.

# ఆరెగూడలో 100 గంటల అఖండ నామసంకీర్తన




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలంలోని ఆరెగూడ గ్రామంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సాయి భక్తులు 100 గంటల పాటు అఖండ నామసంకీర్తన నిర్వహిస్తున్నారు. ఈ భజనలు శనివారం వరకు కొనసాగుతాయి. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారి పల్లకి సేవతో పాటు మహా ప్రసాదం పంపిణీ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆరెగూడతో పాటు పలు గ్రామాల భక్తులు పాల్గొంటున్నారు. రఘువీర్ సింగ్, లక్ష్మణ్, దేవేందర్ చౌదరి వంటివారు భజనల నిర్వహణలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.

# 19వ డివిజన్ సిద్ధార్థ నగర్ లో స్వచ్ఛభారత్



**అక్షర విజేత ఖమ్మం:** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని సిద్ధార్థ నగర్ లో ఖాళీ స్థలంలో నిల్వ ఉన్న మురికి నీటిని స్వచ్ఛభారత్ ట్యాంకర్ సాయంతో తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో యూత్ జోన్ మెన్స్ ఫ్యాషన్ వేర్ ని ప్రారంభించిన

## సినీ యాక్టర్ సోహెల్ రయాన్..




**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలోని యూత్ జోన్ ఏడవ వార్షికోత్సవ వేడుకలకు సినీ యాక్టర్ సోహెల్ రయాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని యూత్ జోన్ మెన్స్ ఫ్యాషన్ వేర్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ యాక్టర్ సోహెల్ రయాన్ మాట్లాడుతూ యూత్ జోన్ ప్రోప్రైటర్లు డప్పు చప్పులతో, టపాకాయలు పేల్చి నన్ను రిసీవ్ చేసుకోవడం చాలా ఆనందం గా అనిపించిందని అన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలు నన్ను ఎంతో ఎంకరేజ్ చేస్తుంటారని, నా సినిమాలు ఎప్పుడు రిలీజ్ అయిన గజ్వేల్ లో బ్యానర్లు,పోస్టర్లు ఏర్పాటు చేస్తూ ఉంటారని అన్నారు. యూత్ జోన్ ఏడవ సంవత్సర వేడుకలకు హాజరు కావడం, యూత్ జోన్ మరొక బ్రాంచ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా యూత్ జోన్ ప్రొప్రైటర్లకు షాదుల్ షేక్, షేక్ యూనుస్, షేక్ రఫీ లకు శుభాకాంక్షలు తెలిపారు. యూత్ జోన్లో బట్టలు చాలా క్వాలిటీ గా ఉంటాయని సరసమైన ధరలకు లభిస్తున్నాయని నేను ఇక్కడే తీసుకున్న బట్టలను సినీ షూటింగ్లలో వేసుకుంటానని బట్టలు చాలా ఫ్యాషన్ గా ఉంటాయని అన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలు యూత్ జోన్ షాప్ ని సందర్శించి బట్టలు తీసుకోవాలని కోరారు. యూత్ జోన్ ప్రొప్రైటర్లు సినీ హీరో సోహెల్ రయాన్ ని శాలువాతో ఘనంగా సత్కరించి మేమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రాచకొండ,నజీమ్,షోయబ్, ప్రశాంత్,శ్రీకాంత్,నరేష్,అలీమ్, జహంగీర్,ముస్తఫా,అతిక్,రాయల్ ఫ్రెండ్స్,తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్లో భారీ వర్షాలు సర్ సిల్క్ కాలనీ వరద ముంపు




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గురువారం ఉదయం సర్ సిల్క్ కాలనీలోని రామ్ మందిర్ వెనుక భాగంలో వరద నీరు భారీగా చేరింది. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వరద నీరు పలు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికులు అధికారులు వెంటనే సహాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రేవల్లి మండల కేంద్రంలో అశ్విని క్యాంటీన్ ప్రారంభం

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌతమి, శివరామిరెడ్డి



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని గురువారం రోజు అశ్విని క్యాంటీన్ ను మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌతమి, శివరాం రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్లో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు గురువారం నివాళు లర్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన కింద నిరుద్యోగ యువతకు అక్టోబర్ నుంచి ఉచిత భోజనం, వసతి సదుపాయాలతో ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారి దర్శనం

## అమ్మవారి పూజలో పాల్గొన్న తాడూరి స్వరూప మల్లేశ్ గౌడ్ దంపతులు

## అన్న ప్రసాద దాతలు జమాల్ పూరి భవాని రమేష్ దంపతులు

**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నాల్గవ రోజు గురువారం తాడూరి స్వరూప మల్లేశ్ గౌడ్ దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారి మండపం వద్ద జమాల్ పూరి భవాని రమేష్ దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మర్కూక్ నుండి భవాని మాల ధరించిన స్వాములు అన్న ప్రసాద కార్యక్రమానికి విచ్చేసి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శరావళి మాత ఉత్సవ సేవా సమితి వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షం పొందాలని తెలిపారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా 2.5గ్రాముల బంగారం ముక్కుపుడక టోకెన్ పెట్టడం జరిగిందని,శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యుల వద్ద 301రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కనులు పండుగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు




**అక్షర విజేత ఎర్రుపాలెం:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవంలు అంగరంగ వైభవంగా కనుల పండుగ ఘనంగా నిర్వహించారు. గురువారం నాలుగో రోజు ఉత్సవంలో భాగంగా ఉదయం ఐదు గంటల నుండి నిత్య పూజా కార్యక్రమం నిర్వహించి 11 గంటలకు శ్రీ వేద దక్షిణామూర్తి మూల మంత్రహోమంనిర్వహించడం జరిగింది. నేడు అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని,అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అమ్మవారి ఆశీస్సులు కూడా మెండుగా ఉండాలని అర్చకులు ఆశీర్వదించారు. అనంతరం 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ఉప్పల మురళీమోహన్ శర్మ, ఆలయ అర్చకులు, భక్తులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రైతురుణాలు అందజేసిన సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల పరిధిలోని రాజుపాలెం సహకార సంఘం రైతులకు సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి లబ్ధిదారులకు గురువారం నగదును అందజేశారు. స్థానిక మండల కేంద్రంలోని సహకార సంఘం బ్యాంక్ మేనేజర్ దివ్య తో కలిసి మొత్తం 26 మంది రైతులకు గాను 16 లక్షల 50 వేల రూపాయలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్,క్యాషియర్ మౌనిక, జానీ,డైరెక్టర్ బూసుపల్లి వెంకటరెడ్డి,శేఖర్ రెడ్డి,సెక్రెటరీ బొగ్గుల శివారెడ్డి, కొంపటి శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఏజీపీ, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీఫ్‌కు సన్మానం





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశం అనంతరం, తాజాగా నియమితులైన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ టెకులపల్లి శ్రీనివాస్ రావు ఏజీపీ (అజీపీ) ఎం.డి. షఫీ ఉల్లా , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీఫ్ ఎస్. రాజు ఘన సన్మానం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమాన్ని బాణాల విజయ్ కుమార్ ప్రారంభించగా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపెల్లి లింగయ్య ఉపాధ్యక్షుడు గుంటూరు మధు , సంయుక్త కార్యదర్శి దావుల వీరప్రసాద్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు చంద్రకాంత్ ఏ. సందీప్ సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్స్ ఎస్. రామరాజు , ఆర్. అనంత కుమార్ , వి.ఎస్.ఎన్. పిళ్లై గ్రంధి వెంకటేశ్వర్లు ఎడిండ్ల అశోక్ ఎం. కిషోర్ పాపారావు సోమేశ్వర్ , బొమ్మగాని శ్రీనివాస్ మాంద్ర మల్లయ్య , పెండెం వాణి , టీ మురళి బీవీఎం సుధీర్ ఎస్. రవి జె. చంద్రమౌళి కట్టా సుధాకర్ ఎం. శ్రీనివాస్ మంగు నాయక్ , ప్రియ దర్శిని , శశిరేఖ మరియు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# సంజీవయ్య కాలనీ వాసుల ఆందోళన




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం త్వరలో ప్రారంభం కానుంది. అయితే, ఈ నిర్మాణం వల్ల తమ నివాసాలు కోల్పోతామనే భయంతో కాలనీ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం వారు నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.

# గోపాల్పేట - రేవల్లి -ఏదుల మండలాల నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ మంజూరు

## నెరవేరిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ల కల


## ప్రత్యేక దృష్టి సారించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట:** వనపర్తి జిల్లా లోని గోపాల్పేట, రేవల్లి, ఏదుల నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.ఇందుకు సంబంధించి GO MS NO 112 జారీ.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. పెరుగుతున్న వ్యవసాయం, పంటల దిగుబడులను, అన్నదాతల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వనపర్తి నియోజకవర్గ పరిధిలో కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణం కోసం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు జారీ చేసింది.ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణంతో గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలంలోని అన్నదాతల ఇబ్బందులు తీరనున్నాయి.త్వరలోనే రిజర్వేషన్స్ ప్రాతిపాదికన ఈ మార్కెట్ యార్డుకు సంబంధించిన కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు జారీ చేసేందుకు సహకరించిన ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రులు వాకిటి శ్రీహరికి, జూపల్లి కృష్ణారావుకి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

## నిందితుడి వద్ద 1 కేజీ గంజాయి స్వాధీనం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల్ పోలీస్ స్టేషన్‌లో పరిదిలోని ఆగపల్లి పోలీస్ సిబ్బంది గురువారం ఉదయం 10 గంటలకు వెహికల్ చెకింగ్ చేస్తుండగా సమయం సుమారు 10:30 గంటల సమయములో ప్రమోద్ కుమార్ అలియాస్ ప్రమోద్ కుమార్ నిసాత్ తండ్రి అశోక్ నిసాత్, (19 సంవత్సరాలు) వద్ద 1 కేజీ గంజాను స్వాధీన పరుచుకొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు డిప్రపరా, మటియా, డోంగర్గోవాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం తాపీ మేస్త్రి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు మంచాల సీఐ మధు తెలిపారు.

# 'మన పాలేరు మన శ్రీనన్న 'పోస్టర్ ఆవిష్కరించిన పొంగులేటి శ్రీనన్న





**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ:** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని 28,29,30,31 మరియు 32 వార్డ్ ల గడప గడప కు మన కాంగ్రెస్ ప్రజా పాలన మన పాలేరు మన శ్రీనన్న అనే పోస్టర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, తమ్మినేని. నవీన్, పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి. చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. సురేష్, వెంపటి. వెంకన్న, పొన్నేకంటి. నర్సింహారావు,అప్పలనేని. రామారావు, సురేష్ రెడ్డి, విజయ లక్ష్మి,శ్రీకల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలోజిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఆదేశాల మేరకు బాంబు స్క్వాడ్ తనిఖీలు





**అక్షర విజేత మంత్రాలయం :** మంత్రాలయం మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఆదేశాల మేరకు శ్రీ పుణ్యక్షేత్రం ఆలయంలో కి వచ్చిన భక్తుల యందు మరియు పరిసరాల ప్రాంతంలో మాధవరం ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డాగ్స్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ ప్రత్యేక బలగాలతో తనిఖీలు జరిగాయి. రాఘవేంద్ర కూడలి బస్టాండ్ శ్రీ మఠం ముందు భాగం అన్నపూర్ణ భోజనశాల రహదారి మరియు నది తీర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున స్వామి. సోమశేఖర్. పరమేష్. తోపాటు. బాంబు స్క్వాడ్. డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గేటు- శ్రీశ్రీ మున్సిపల్ కమిషనర్ గా కొయ్యాడ ఉదయ్ కుమార్



**అక్షర విజేత:రఘునాథపల్లి :** రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యాడ లక్ష్మి- ప్రభాకర్ ల పెద్ద కుమారుడు కొయ్యడ ఉదయ్ కుమార్ టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షల్లో టీజీపీఎస్సీ ప్రకటించిన ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించడంతో గ్రేడ్ -శ్రీశ్రీ మున్సిపల్ కమిషనర్ గా ప్రభుత్వం ఉద్యోగం సాధించాడు. గతంలో ఉదయ్ సింగరేణిలో పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూనే గ్రూప్ 1 ఫలితాల్లో విజయం సాధించడం పట్ల ఆయన తల్లిదండ్రులతో పాటు రఘునాథపల్లి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదిలా ఉంటే చిన్న కుమారుడు కొయ్యాడ ప్రణయ్ కుమార్ గతంలో ప్రకటించిన సివిల్స్ ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించి ఐఏఎస్ గా ఎంపికై ప్రస్తుతం నారాయణపేట జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.దింతో ఒక్క ఇంటిలో ఇద్దరు అన్నదమ్ములు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు సాధించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి





**అక్షర విజేత మంత్రాలయం :** మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. ఆదేశాల మేరకు విజయ దశమి ఉత్సవాల్లో భాగంగా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాఘవేంద్ర నగర్ లోని ప్రధాన రహదారి పై కొలువుదీరిన దుర్గా మాత అమ్మవారిని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి. సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయన కు శ్రీ భవానీ యూత్ సభ్యులు, వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందజేసి, శాలువ కప్పి సన్మానించారు. అదే విధంగా తాయమ్మ అవ్వకు, శ్రీ మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. పూజారులు ఉప సర్పంచ్ హెూటల్ పరమేష్, వీరేష్ స్వామి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు. అనంతరం దుర్గా దేవి విగ్రహం ఏర్పాటు చేసిన శ్రీ భవానీ యూత్ రూ 20 వేలు, తాయమ్మ ఆలయ పూజారులకు రూ 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు గోరుకల్లు కృష్ణ స్వామి, కురువ మల్లికార్జున, శివకుమార్, జనార్దన్ రెడ్డి, వీకేసీ రాఘవేంద్ర, వీరారెడ్డి, బాలరాజు, రామాంజి, గాలెప్ప, మారెప్ప, వీరేష్, భీమ, సుంకన్న, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

# సన్మానాలు వద్దు కార్మికుల కడుపులు నింపండి

## కార్మికుల చట్టాలకు తూట్లు పొడిచి కన్నీరు తుడుస్తారు

## సిఐటియు మండల నాయకులు హెచ్ జయరాజు



**అక్షర విజేత మంత్రాలయం :** మంత్రాలయం మండల కేంద్రంలో సన్మానాలు వద్దు కడుపులు నింపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల నాయకులు హెచ్ జయరాజు కోరారు. గురువారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు చేపట్టిన స్వచ్ఛత సహీ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ నూర్జహాన్ గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య టిడిపి పట్టణ ఇంచార్జీ బి వరదరాజులు ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు శాలువలతో పూలమాలలు వేసి సన్మానించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అయితే కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న వారికి సత్కరించే హక్కు లేదన్నారు. అత్యంత దుర్భరంగా ఉంటున్న కంపు కొడుతున్న మురికి కాలువలు డ్రైనేజీ కాలువలను, చెత్త చెదారాన్ని శుభ్రం చేసి వారు రోగాల బారిన పడుతూ ప్రజలకు ఆరోగ్యాలను అందించే కార్మికుల సేవల పై మానవత్వం చూపాలని విజ్ఞప్తి చేశారు. చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న కార్మికులకు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడంతో పాటు సిబ్బందిని పెంచి పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఒక్క రోజు పారిశుధ్య కార్మికులులా పనులు చేస్తే దాని గొప్పతనం తెలుస్తుందని సూచించారు. పనిభారం పెరిగి సరైన ఆర్థిక స్థితి లేక కార్మికుల పిల్లలను ఉన్నత చదువులు చదివించలేక ఉన్న ఊరిలోనే అదే పారిశుధ్య పనులకు పంపుతున్న దుస్థితి ఉందని ఆవేధన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పనికి తగ్గ పారితోషికం ఇచ్చి గౌరవించాలని సూచించారు.

# మాకు న్యాయం చేయండి

## రోడ్డు ప్రమాదం సమయంలో బంగారం నగలు మాయం చేశారు

## పోలీసుల నిర్లక్ష్యమే నష్టానికి కారణం..?

## విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మి




**అక్షర విజేత ఖమ్మం:-** టూ వీలర్ పై వెళ్తున్న నన్ను, బోడేపుడి నరేష్ ను కారుతో ఢీకొట్టి, మాకు తీవ్ర గాయాలైన ఘటనలో కేసు నమోదైనప్పటికీ తిరిగి కేసు క్లోజ్ చేయడం వల్ల మాకు న్యాయం జరగలేదని, ఇంటూరి ధనలక్ష్మి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇంటూరి ధనలక్ష్మి మాట్లాడుతూ... అక్టోబర్ 14, 2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనుకనుంచి కారు ఢీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి కాలు ఫ్యాక్చర్ అయి, తలలో రక్తం గడ్డకట్టి స్పృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని, మా బ్యాగులో ఉన్న డబ్బులు, బంగారు వస్తువులు పోయాయని, అంబులెన్స్ డ్రైవర్ పై అనుమానం వ్యక్తం చేశారు. వైద్యం చేయించుకోవడానికి రూ. 5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. వైరా పోలీసులు యాక్సిడెంట్ చేసిన కారును గుర్తించలేదని, పట్టించుకోకుండా మాకు అన్యాయం చేశారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి, న్యాయం చేయాలని వేడుకుంది. యాక్సిడెంట్ చేసిన కారులోని ఓ మహిళ అంబులెన్స్లో హాస్పటల్ వరకు వచ్చిందని, మా బ్యాగులు వస్తువులు అన్నీ కూడా అంబులెన్స్ డ్రైవర్, అంబులెన్స్ లో వచ్చిన మహిళ వద్ద ఉన్నాయని, వాటికి సంబంధించిన సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్న కూడా పోలీసులు వారిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు లక్షల వరకు ఖర్చు అయిందని బంగారం నగలు పోయి నష్టానికి గురయ్యామని, కేసును దర్యాప్తు చేయాల్సిన పోలీసులు ఆ కేసును నీరు కార్చి క్లోజ్ చేయటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల తనకు అన్యాయం ఎదురైందని, ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగారం నగలు చోరీ చేసిన అంబులెన్స్ డ్రైవర్ పై అదేవిధంగా అంబులెన్స్ లో వచ్చిన మహిళపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎంతవరకు అయినా పోరాడుతామని అన్నారు.

# దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు







**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం భాగంగా అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సెప్టెంబర్ 25 దీన్ దయాళ్ జయంతి సందర్భంగా, బీజేపీ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు సెప్టెంబర్ 17 ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు జరుగుతున్న స్వచ్ఛతాహి సేవాలో భాగంగా ఈ వేడుకలు చేపట్టారు. ముందుగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మల్లంపేట్ మాల పోచమ్మ ఆలయ ప్రాంగణం, శంభీపూర్ మల్లన్న గుడి ప్రాంగణం మరియు దుండిగల్ తండా-2 ప్రభుత్వ పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ వ్యక్తిగత, సామాజిక స్థితిగతులు, అభిప్రాయాలు ఎలా ఉన్నా అందరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని నమ్మిన గొప్ప సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త అని గుర్తు చేశారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవవాదం భారతీయ జనతా పార్టీకి బలమైన సిద్ధాంత పునాది అని పేర్కొన్నారు.దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ రచనలు: సామ్రాట్ చంద్రగుప్తుడు (1946), జగద్గురు శంకరాచార్య (1947), అఖండ్ భారత్ క్యోం ?, రాష్ట్ర చింతన్, ఏకాత్మ మానవవాదం, రాష్ట్ర జీవన్ కి దిశా వంటి గ్రంథాలు. 1940లో లక్నోలో 'రాష్ట్ర ధర్మప్రకాశం' అనే ప్రచురణ సంస్థ స్థాపన చేశారు. 1942 నుండి సమాజసేవకే తన జీవితాన్ని అంకితం చేశారు.వారి జయంతి సందర్భంలో మొక్కలు నాటి, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి బీజేపీ అధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి హాజరయ్యారు. అలాగే మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విగ్నేశ్వర్, స్వచ్ఛతాహి సేవా కన్వీనర్ దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, కో-కన్వీనర్ మాలోత్ వెంకటేష్ నాయక్, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు దాసరి శ్యామ్ రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి డి. సీతారాంరెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్, శ్రీను నాయక్, యువనాయకులు మేడ్చేలం అతీష్ బాబు, క్యాసారం రాజు, శ్రీనివాస్ యాదవ్, గణేష్, రాజ్ కుమార్ నాయక్, భాస్కర్ నాయక్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతాదళ్ వ్యవస్థాపకులు

## తాండూర్ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణంలోని నాగారం నరసింహులు అర్థి దుకాణం గంజ్ లో తాండూరు పట్టణ బిజెపి శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయలు భారతీయ జనతాదళ్ వ్యవస్థాపకులు అధ్యక్షులు అదేవిధంగా అంత్యోదయ దివాస్ గా కూడా పండిట్ దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి పోటో కు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ చిదిరి ప్రకాష్ ప్రహ్లాద్ జాదవ్ అంతారం కిరణ్ కుమార్ కందనేలీ సంగమేశ్వర్ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు మిట్టి శ్రీనివాస్ చందు కృష్ణ పటేల్ తాండ్ర నరేష్ శివాజీ టాగూర్ బబ్లు ప్రభాకర్ గౌడ్ బసవరాజ్ పాల్గొని ఆ మహనీయుడికి పుష్పాంజలి ఘటించి జయంతి ఘనంగా చేసుకోవడం జరిగింది

# నవరాత్రి, బతుకమ్మలతో పండుగ వాతావరణం



**అక్షర విజేత, దుండిగల్ :-** నిజాంపేట్ ఒకటో డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో హరిథవనం కాలనీ గణేశ్ మండపంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ప్రతి రోజు ప్రత్యేక అలంకరణలతో అమ్మవారిని అలంకరిస్తూ భక్తుల దర్శనార్థం ఉంచుతున్నారు. ఇందులో భాగంగా అన్నపూర్ణాదేవి అలంకరణ విశేష ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.అలానే బతుకమ్మ పండుగలో భాగంగా నాలుగోరోజు నా బియ్యం బతుకమ్మను మహిళలు ఉత్సాహంగా జరిపారు. చిన్నా పెద్దా అందరూ కలసి పూల బతుకమ్మలను ఆడుతూ పాడుతూ సమర్పించారు.నవరాత్రి, బతుకమ్మ వేడుకలతో కాలనీ మొత్తం పండుగ వాతావరణంలో సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ చేపట్టిన పోలీస్ ప్రజా భరోసా అద్భుతమైన కార్యక్రమం











నేరాల నియంత్రణలో సూర్యాపేట జిల్లా పోలీస్ పని తీరు బాగుంది.

తెలంగాణ పోలీస్ దేశంలోని నెంబర్ వన్ పోలీస్.

పోలీసు త్యాగాలను, నిరంతర శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకొని వారి సంక్షేమానికి కృషి చేస్తుంది.

మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం.

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుంది.

మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు

జిల్లా కలెక్టర్

తేజస్ నందలాల్ పవర్,

ఎస్పి నరసింహ,ఐ పి ఎస్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్, పోలీస్ ఫిట్నెస్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఈరోజు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహ కలిసి ప్రారంభించారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పోలీసు గౌరవ వందనంతో ముఖ్యఅతిథి స్వాగతం తెలిపినారు. అనంతరం నూతనంగా నిర్మించిన పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్, పోలీస్ ఫిట్నెస్ సెంటర్ మరియు సీసీటీవీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లను రాష్ట్ర మంత్రివర్యులు ప్రారంభించారు అనంతరం సమావేశ మందిరం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులతో మాట్లాడారు. ముందుగా జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ నేరాల నిర్మూలనలో, శాంతిభద్రతల రక్షణలో పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాల గురించి ముఖ్య అతిథి వివరించారు. జిల్లా పోలీస్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో శాంతియుత వాతావరణం అందించడంలో జిల్లా పోలీస్ శాఖ నిర్విరామంగా కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో నమోదవుతున్న నేరాలు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలు, కాలనీలు, విద్యాసంస్థల్లో తిరుగుతూ సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ పౌరులు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని వివరిస్తున్నాము, రోడ్డు భద్రత పట్ల జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న ప్రత్యేక ప్రణాళికలతో 20 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించాము అన్నారు, పోలీసు సిబ్బంది హోమ్ గార్డ్ నుండి ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేస్తున్నారని అత్యాధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని నేరాలను నియంత్రిస్తున్నామని ఈ సంవత్సరం 36 శాతం తీవ్ర నేరాలు తగ్గించాము అన్నారు. సైబర్ మోసాలు తగ్గించాం. గంజాయి నివారణలో పటిష్టంగా పని చేస్తున్నాము. మహిళా భద్రత పట్ల షీ టీమ్స్ పటిష్టంగా పనిచేస్తున్నాయని వివరించారు, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు ప్రజలకు సేవలు అందించడంలో జిల్లా పోలీసు నిరంతరం కృషి చేస్తుంది, శాంతియుత పరిపాలన అందించడంలో ఎక్కడ తగ్గకుండా పని చేస్తున్నాము అని ఎస్పీ తెలిపినారు. పోలీసు సంక్షేమం లో భాగంగా, ఆరోగ్యం కాపాడడంలో ఈరోజు సెంటర్ క్యాంటీన్ ఏర్పాటు చేశాము, పోలీస్ ఫిట్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేశాము అని ఎస్పీ వివరించారు. జిల్లాలో ఉన్న సీసీ కెమెరాల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం ద్వారా జిల్లా వ్యాప్తంగా నేరాల నిర్మూలన కోసం జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని మంత్రి తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు . ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు సంక్షేమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేయడం, ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అభినందనీయమని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ క్యాంటీన్ ద్వారా పోలీస్ సిబ్బందికి హోమ్ గార్డ్ నుండి ఎస్పీ వరకు ఆర్థికపరంగా నెలకు సగటున 3 నుండి 5 వేల రూపాయల వరకు ఆదామవుతుందని మంచి అంశం అని అన్నారు. జిల్లా పోలీస్ సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అయినా ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ అమలు చేస్తున్న పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం అద్భుతమైన కార్యక్రమము అని దీని ద్వారా ఫలితాలు వస్తున్నాయని జిల్లా ఎస్పీని మరియు పోలీస్ సిబ్బందిని మంత్రి అభినందించారు. తెలంగాణ పోలీసు దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ అని, తక్కువ జీతాలు ఉన్నప్పటికీ 24 గంటలు పనిచేస్తూ సమాజానికి పండగల సమయంలో, ఇతర సమయాల్లో నిరంతర భద్రత కల్పిస్తున్నారని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీస్ శాఖ ప్రతిష్టంగా పనిచేస్తూ 20% నేరాలను తగ్గించడం చాలా మంచి అంశమని రోడ్డు ప్రమాదాలు నిర్మూలించడం కోసం పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు ప్రభుత్వం కృషి చేస్తుంది, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి అని పోలీసు శాఖను ఆదేశించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వ కఠినంగా వ్యవహరిస్తుంది దీనిని ఎక్కడ కూడా ఉపేక్షించవద్దు అని తెలిపినారు. నకిలీ విత్తనాలు రైతులకు చెరవద్దు, సరిహద్దు చెక్ పోస్ట్ లను సమర్థవంతంగా నిర్వర్తించాలి అన్నారు. నేరాల నివారణలో ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులతో ముందుకు వెళ్ళాలి దీనికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. మద్యంమత్తులో వాహనాలు నడిపితే అలాంటి వారిని విపక్షించవద్దని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసుక, పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడ కూడా రాజీపడకుండా పని చేయాలని అన్నారు. పోలీసు త్యాగాలను గౌరవిస్తాను సమాజంలో గౌరవం దక్కేలా కృషి చేస్తాం అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ మరియు పోర్ట్ వాల్ కట్టించడానికి 30 లక్షల మంజూరు చేయిస్తాం అన్నారు. ఈ కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, ఎస్పి నరసింహ, అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, డీసీర్బ్ డీస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, నాగారం సిఐ నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్, రైతు కమీషన్ సభ్యులు పాల్గొన్నారు. ఆర్ఎస్ఐ లు సాయిరాం, సురేష్, అశోక్, రాజశేఖర్ ఉన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి - మాజీ ఎంపీ నామ









బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి - మాజీ ఎంపీ నామ.

**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం కార్పొరేషన్, మమతా హాస్పిటల్ ప్రాంగణం లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్యాలయంలో రాబోయే స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం నాడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నేతృత్వంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఖమ్మం నగరం, రఘునాథపాలెం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, గ్రామాలపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రతి గల్లీ తిరిగానని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పువ్వాడ అజయ్ నేతృత్వంలో ఖమ్మం అసెంబ్లీ అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రఘునాథపాలెం మండలానికి జిల్లాలోనే అత్యధిక రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఖమ్మంకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలని నామ పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రతి ఓటరింటికీ వెళ్లి కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, పువ్వాడ అజయ్ మంత్రి గా చేసిన కృషి, తాను ఎంపీగా సాధించిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం రెండో ఏడాదికి చేరుకుంటున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు బాధ్యత అని ఆయన అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన పొరపాటు మరలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. రైతుల సమస్యల విషయంలో కెసిఆర్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత రాకుండా చూసుకున్నారని, కరోనా తర్వాత కేసీఆర్ సూచన మేరకు పార్లమెంటులో తెలంగాణ వాణిని వినిపించి యూరియా కొరత లేకుండా రైలు వ్యాగన్ల ద్వారా యూరియా ను రాష్ట్రానికి తెప్పించారని వివరించారు. రైతుల కోసం నాడు గోడౌన్ సామర్థ్యం పెంచి, ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచిన బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును తెలియజేశారు. ఇటీవల సోషల్ మీడియాలో ప్రజలే ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నారని ఇది ప్రభుత్వ పని తీరుకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ చైర్మన్ అర్జెసీ కృష్ణ, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఖమర్,బిఆర్ఎస్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డీప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మండల అధ్యక్షులు వీరు నాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,నాయకులు మెంతుల శ్రీశైలం, అమరగాని వెంకన్న, హరిప్రసాద్, లక్ష్మణ్ నాయక్ కార్పోరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తారు రోడ్డుకు మోక్షం ఎప్పుడు..!!?







గుంతలతో అధ్వానంగా మారిన రోడ్డు

మండల కేంద్రనికి వెళ్లేందుకు అవస్థలు పడుతున్న గ్రామాల ప్రజలు

**అక్షర విజేత: చిగురుమామిడి :** ముదిమాణిక్యం ఎక్స్ రోడ్ నుండి చిగురుమామిడి మండల కేంద్రానికి వెళ్ళే రోడ్డుకు తారు రోడ్డుగా మోక్షం ఎప్పుడు కలుగుతుందంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాలు గడుస్తున్న ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన కూడా రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదని ప్రజలు అంటున్నారు ఈ రోడ్డు గుంతలమయంగా మారడంతో నిత్యం ఏదో ఒక పనికోసం మండల కేంద్రానికి వెళ్లేందుకు రామంచ,ముదిమాణిక్యం, ఇందుర్తి,గునుకులపల్లి, ఓగులపూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముదిమాణిక్యం స్టేజ్ నుండి లంబాడిపల్లె వరకు రోడ్డు గుంతలతో అధ్వానంగా మారింది.రోడ్డు ఆద్యంతం పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారుల సహనాన్ని పరీక్షిస్తోంది. ఈ రోడ్డుపై ప్రయాణం సాగిస్తే ఒళ్లు హూనమవ్వడమే కాదు.వాహనాలు కూడా మరమ్మతులకు గురవుతాయని ప్రయాణికులు వాపోతున్నారు.మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈ గ్రామాలకు ఇదే ప్రధాన రోడ్డు వర్షాకాలం వస్తే గుంతలలో వర్షపు నీరు నిండి రోడ్డు పైన ప్రవహిస్తునడంతో ఉండటంతో వాహన దారులు ముల్కనూర్ నుండి తిరిగి వెళ్లాల్సి వస్తుందని అంటున్నారు.రాత్రి వేళల్లో అయితే గుంతలు కనిపించక వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నట్లు చెబుతున్నారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న ఈ రోడ్డు తుఫాను కారణంగా వర్షాలకు మరింత అధ్వానంగా తయారైంది.రోడ్డు పక్కన ఉన్న చెట్లు విరిగి రోడ్డుపై పడుతున్నాయి. గతంలో ఉన్న ప్రభుత్వం వర్షాకాలంలో తాత్కాలిక మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకున్నారే తప్ప రోడ్డు మాత్రం నిర్మించలేదనీ గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వమైన స్థానిక ఎమ్మెల్యే, బిసి సంక్షేమ,రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతీసుకొని తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# ఒక్కరోజు ఒక్కచోట ఒక్క గంట శ్రమదానం.

ముక్కునూరు గ్రామంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యువత ఒక్కరోజు ఒక్కచోట ఒక గంట శ్రమదాన కార్యక్రమంలో పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ముకునూరు గ్రామంలో గురువారం పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవలో భాగంగా శ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో రోడికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగిస్తూ... చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ లలో ఎత్తివేయడం జరిగింది. ప్రతిరోజు గ్రామంలో పారిశుద్ధ కార్మికులు శుభ్రపరుస్తూ ఉంటారు కానీ గ్రామ ప్రజలు, ఇంటి యజమానులు తమ తమ ఇంటి ఆవరణలో ఇంటి చుట్టుపక్కల పిచ్చి మొక్కలు లేకుండా చెత్తాచెదారం లేకుండా ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొనవలెను అప్పుడే అనారోగ్యాలకు దారి తీయకుండా ఉంటుంది. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఎన్ని పనులైనా చేసుకోవడానికి వీలుంటుంది కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి వారానికి ఒకసారి శ్రమదాన కార్యక్రమంలో "ఒక్కరోజు ఒక్కచోట ఒక్క గంట" పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ముకునూరులోని యువతకు పిలుపునిచ్చారు.

# నిరుపేదల కూ అసరా సిఎం ఆర్ నిధులు ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు నిరంతరంగ అందిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బీ గేస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి 59 చెక్కులు రూ.28 లక్షలు లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు నిరంతరంగ అందిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామని అన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం సంస్థగతంగా బలోపేతం చేస్తాం

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్



**అక్షర విజేత:చిగురుమామిడి :** చిగురుమామిడి మండల పరిధిలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘాన్ని పటిష్టం చేసి బీసీల హక్కుల కోసం బీసీల పోరాటాన్ని ఉధృతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ తీర్మానాన్ని ఆహ్వానిస్తూనే, జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బీసీ హక్కుల కోసం తీవ్రంగా ఉద్యమిస్తామన్నారు. బీసీ సబ్బండ కులాలను సమైక్యపరచుతూ, బీసీ సంక్షేమ సంఘాన్ని మండలం లో అన్ని గ్రామాల్లో సంస్థాగతంగా బలోపేతం చేస్తామన్నారు. నవంబర్ 9న, భువనగిరిలో జరిగే బిసి రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభకు వేలాది మందిని తరలించేందుకు సన్నాహం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శులుగా గట్టు ప్రశాంత్, బండారుపల్లి రాజులను, సోషల్ మీడియా ఇన్చార్జిలుగా పచ్చిమట్ల రాజ్ కుమార్, గుజ్జుల రాజులను యువత విభాగం అధ్యక్షునిగా గుడిసె మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శులుగా గంగుల లింగం యాదవ్, నాంపెల్లి సురేష్ లను నియామకం చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

వైభవంగా కలెక్టరేట్ లో అట్ల బతుకమ్మ వేడుకలు.

కలెక్టరేట్ లో నిర్వహించిన అట్ల బతుకమ్మ సంబరాలలో పాల్గొని,

మహిళలతో కలిసి బతుకమ్మ అడిన జిల్లా కలెక్టర్







**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్లో ఐదవ రోజు అట్ల బతుకమ్మ సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో పూజించారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. ఉద్యోగులు, సిబ్బంది అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు. ఈ వేడుకలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, సివిల్ సప్లయ్ శ్రీలత, బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, తహసీల్దార్లు అరుణ, శ్వేత, సునీల్ రెడ్డి, శ్రీరాం, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి నుండి కరీంనగర్ కు బస్సు ప్రారంభం



**అక్షర విజేత:చిగురుమామిడి :** హుస్నాబాద్ నుండి ఇందుర్తి కరీంనగర్ కి ప్రజల సౌకర్యార్థం బస్సును వేసినందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు కొన్ని సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ఇందుర్తి ప్రజలకు హుస్నాబాద్ వయా ఇందుర్తి ముల్కనూర్ మీదుగా కరీంనగర్ ప్రతిరోజు ఉదయం 8:40 గంటలకు బస్సు వస్తుందనీ ప్రజలు వినియోగించుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.ఈ సందర్భంగా ఇందుర్తిలో బస్సు ను హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిరవించారు.ఈ కార్యక్రమంలో ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగ పరుశరాములు నవాబుపేట్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణు మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్, మాజీ సర్పంచ్ పుల్లూరు రాజు,చింతపూల సాయన్న, బుర్ర పరశురాములు,బి రాజేందర్,చిట్యాల బాల్ రెడ్డి, శ్రీను,మండల ఉపాధ్యక్షులు అందే సురేష్ గుణకులపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కున బాలయ్య, బుర్ర లక్ష్మణ్,అందే సదానందం,రఘుబాబు బొడ్డు ప్రశాంత్,అందే చిన్న రాజమల్లు లు పాల్గొన్నారు

## ఎడతెరిపిలేని వాన చినుకులతో పండిన ధాన్యానికి మొలకలు, బూజు... చేతి కొచ్చిన పంట తిరిగి నేలపాలు...అన్నదాతల అవస్థలు!



**అక్షరవిజేత మామడ:** పంట చేతికొచ్చిరాగానే ధాన్యం ఎండబెట్టి నూర్పిడి చేసే లోపే జిల్లా లోని అన్ని గ్రామాల్లో గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో మొక్కజొన్న పంట తడిసిపోయింది. అహర్నిశలు కష్టపడి పండించిన మొక్కజొన్న పంట అకాల వర్షంతో తడిసిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మొక్కజొన్నను కాపాడుకోవడానికి కొంతమంది రైతులు కవర్లు కప్పిన కింది నుంచి వర్షపు నీరు చేరడంతో తడిసిపోయాయని, మొన్నటి వరకు కోతులు, పందుల బెడదతో పంటచేళ్లలో పస్తులు ఉంటూ, కాపలా ఉండి మొక్కజొన్న పంటను కాపాడుకున్నామని, చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురవడంతో రోడ్డుకు ఇరువైపులా ఆరబెట్టిన మొక్కజొన్న తడిసిపోవడంతో పెట్టిన పెట్టుబడి వెళ్లక, చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. తడిసిన మొక్కజొన్న కంకులు మొలకెత్తుతుండడంతో కర్షకుల కష్టం నీటి పాలవుతుందని దిగులు చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తడిసిన మొక్కజొన్నను కొనుగోలు చేయాలని ఆయా గ్రామాల్లోని రైతులు కోరుతున్నారు.

## డి ఆర్ ఎన్ ఎస్ కళాశాలలో ఈ ఏ పి అవగాహన సదస్సు



**అక్షర విజేత చిలకలూరిపేట :** డి ఆర్ ఎన్ ఎస్ సి వి ఎస్ కళాశాలలో ఈ ఏ పి ( ఎంటర్ ప్రైమర్షిప్ ఎవర్నెస్ ప్రోగ్రాం ) డి వీరయ్య అసిస్టెంట్ డైరెక్టర్ విశాఖపట్నం వారి అధ్యక్షతన జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డి ఆర్ ఎన్ ఎస్ సి వి ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఉదయ ప్రకాష్ , పల్నాడు జిల్లా జిల్లా ఇండస్ట్రీ స్ సెంటర్ ఆఫీసర్ ఎం నవీన్ కుమార్ , వైయస్సార్ స్పిన్నింగ్ మిల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శ్రీనివాసులు రెడ్డి , పాల్గొని విద్యార్థులకు నైపుణ్యం దాని ఆవశ్యకత గురించి వివరించారు. సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ గురించి , ఇండస్ట్రీ ఎలా ప్రారంభించాలి అనే దాని గురించి , ఎం ఎస్ ఎం ఈ , స్కీమ్స్ గురించి డిఐసి స్కీమ్స్ , రాంప్ , ముద్ర గురించి , విద్యార్థి దశ నుండే నేర్చుకోవాల్సిన సలహాలు సూచనలను విద్యార్థులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## పేకాట స్థావరాలపై సీసీఎస్ టీం మెరుపు దాడి

### 25,230 రూపాయల నగదు , 15 సెల్ ఫోన్ లు స్వాధీనం

### 16 మందిని అదుపులోకి తీసుకొని పిఎస్ కు తరలింపు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరాలపై సీసీఎస్ టీం మెరుపు దాడి చేసి 16 మందిని అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ నాగేంద్ర చారి తెలిపారు. గురువారం సీసీఎస్ ఎస్ఐ గోవింద్ , వర్ని ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బంది వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని మోస్రా గ్రామంలో పేకాట స్థావరం పై మెరుపుదాడి చేసి ఏడుగురు పేకాట రాయుళ్ళను, 7 సెల్ ఫోన్, 13,300 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం వర్ని ఎస్ హెచ్ ఓ కి అప్పగించిన్నట్లు సీపీ తెలిపారు. అలాగే వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని మోస్రా గ్రామంలో పేకాట స్థావరం పై దాడి చేసి 9 మంది పేకాట రాయుళ్ళు, 8సెల్ ఫోన్ లు, 11,930 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం వర్ని ఎస్ హెచ్ ఓ కు అప్పగించిన్నట్లు సీపీ తెలిపారు.

## చేనేతకు చేయూతనిచ్చి మేకిన్ ఇండియాను ప్రోత్సహించండి : ప్రత్తిపాటి





**అక్షర విజేత చిలకలూరిపేట :** రాష్ట్ర చేనేత రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలన్నదే కూటమిప్రభుత్వ లక్ష్యం ఏపీ చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు లభించడం రాష్ట్ర నేతన్నల పనితీరుకు నిదర్శనం. పట్టణంలో 'సేవాపక్షోత్సవాలు-చేనేత వస్త్ర విక్రయాలు' పేరిట ఏర్పాటుచేసిన చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి రాష్ట్ర చేనేత రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడంతో పాటు.. నేతన్న జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా కూటమిప్రభుత్వం పనిచేస్తోందని, మంగళగిరి నేతన్నలకు ధీటుగా చిలకలూరిపేట నేతకార్మికులు వస్త్రతయారీలో ముందంజలో ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు పట్టణంలోని సింగూ మినీ ఫంక్షన్ హాల్లో 'సేవా పక్షోత్సవాలు..చేనేత వస్త్ర విక్రయాలు' పేరిట ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. భారతీయ వస్త్రరంగానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని, విదేశీ వస్తువులపై ఆధారపడకుండా ప్రతిఒక్కరూ దేశీయ ఉత్పత్తుల్ని ఆదరించాలని, ప్రధాని మోదీ సాకారం చేయాలనుకుంటున్న మేకిన్ ఇండియాను విజయవంతం చేయడం మనందరి బాధ్యతని, దానిలోభాగంగా చేనేతకు చేయూతనిద్దామని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. దేశీయ వస్తువుల కొనుగోళ్లపై అందించే రాయితీలు, జీఎస్టీ తగ్గింపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువనాయకులు లోకేశ్ నియోజకవర్గమైన మంగళగిరి చేనేత వస్త్రాలకు పెట్టిందిపేరని, అక్కడి పనివారికి ఏమాత్రం తీసిపోని విధంగా చిలకలూరిపేట చేనేత కార్మికులు అద్భుతమైన డిజైన్లతో నాణ్యమైన వస్త్రాలు తయారుచేశారని ప్రత్తిపాటి తెలిపారు. ఇటీవలే నియోజకవర్గంలోని నేతన్నలకు రూ.95లక్షల విలువైన మగ్గాలు, ఇతర పరికరాలు అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చేతి మగ్గాలకు 200, పవర్ హ్యాండ్లూమ్స్ పై 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడమేగాక, రూ.5కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఏపీ చేనేత ఉత్పత్తులకు ఇటీవల 10జాతీయస్థాయి అవార్డులు లభించడం మననేతన్నల పనితీరుకు నిదర్శమని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, బీజేపీ నాయకు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయ ప్రకాష్, కొక్కెర శ్రీనివాసరావు, గట్టా హేమ, మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, నెల్లూరి రంజిత్ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులున్నారు.

## తుమ్మల క్యాంప్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నిక ల సన్నాహక సమావేశయి











**అక్షర విజేత ఖమ్మం:-** మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం తన క్యాంపు కార్యాలయం నందు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక ఈ సమావేశం మండల కన్వీనర్ దిప్ల నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులకు, కార్యకర్తలకు దిశా దశ నిర్దేశించిన జిల్లా అధ్యక్షులు పువ్వుల దుర్గాప్రసాద్ మరియు తుమ్మల యుగంధర్ వారు మాట్లాడుతూ ... రఘునాథపాలెం మండలంలోని జడ్పిటిసి,ఎంపీటీసీ, స్థానాల్లో అన్ని మన కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాల్సిందిగా వారు నాయకులకు ఆదేశించారు. గ్రామాల్లో మెజార్టీ స్థానాలను ఏకగ్రీవము చేసుకోవాల్సిందిగా వారు కోరారు, అలాగే గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు వర్గపోర్లు లేకుండా పార్టీకి నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించవలసిందిగా వారు కోరారు అలాగే మీ ఇన్చార్జులకు ప్రతి విషయాన్ని తెలియపరచవలసిందిగా ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారంలో మనం ముందుండేలా ప్రజల్లో మమేకం అవ్వాలని తెలిపారు.. ప్రతి గ్రామంలో పదిమంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసుకొని ఆ కమిటీ ద్వారా గ్రామంలోని సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని మరియు ఆ కమిటీ అన్ని సమస్యలను ఆ పరిష్కరించేలాగా కృషి చేయాలని వాళ్ళు తెలిపారు.. పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని జిల్లా అధ్యక్షులు తెలిపారు.. పార్టీ నిర్ణయానికి ఎవరైనా వ్యతిరేకంగా పనిచేస్తే క్రమశిక్షణ కమిటీ ద్వారా కఠినంగా వారిని శిక్షిస్తామని తెలిపారు.. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడ్డ ఎమ్మెల్సీ స్థాయి నాయకుడు నుండి, పెద్దపెద్ద నాయకులను పార్టీ కఠినంగా శిక్షిస్తుందని వారు గంట పదంగా తెలిపారు.. పార్టీని నిర్ణయించిన అభ్యర్థులకు మీరందరూ సహాయ సహకారాలు అందించాలి తప్ప వ్యతిరేకంగా పనిచేసే వారిని పార్టీ కఠినంగా శిక్షిస్తుంది, అలాగే పార్టీకి కష్టపడి పని చేసే వారిని గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించడం జరుగుతుంది.. స్థానిక అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలంలో మంత్రితుమ్మల నాగేశ్వరావు చేసిన అభివృద్ధి ఫలాలు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రసంగం తో అందరూ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.. ఎక్కువ స్థానాలను ఏకగ్రీవం చేసుకోవాల్సిందిగా వారు పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి నూతి సత్యనారాయణ ,నగర మేయర్ పూనకొల్లు నీరజా ,సాధు రమేష్ రెడ్డి ,వ్యవసాయ కమిటీ చైర్మన్ యారగర్ల హనుమంతరావు , మనుకొండ రాధా కిషోర్ ,తల్లడ రమేష్,చోటే బాబా, నాగాండ్ల దీపక్ చౌదరి, బాలగంగాధర్ తిలక్,దీప్లా నాయక్ ,దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు ,తాత రఘు రామ్ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,కార్పొరేటర్లు, మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" శిరగం మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు







**అక్షర విజేత అరకులోయ :** అరకులోయ మండలం సిరగం గ్రామపంచాయతీ కేంద్రంలో గురువారం స్వస్ట్ నారి సశక్ పరివార్ అభియాన్,సుమారు 100 మంది,మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వసంత ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎమ్మునైజసన్ వైద్యాధికారి డాక్టర్ కమల కుమారి పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో మహిళలకు సాధారణ క్యాన్సర్లు, జీవన శైలి వ్యాధులపై స్క్రీనింగ్, గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల పరీక్షలు, అవసరమైన చికిత్స/రెఫరల్ సేవలు, మహిళలు, కిశోర బాలికలలో రక్తహీనత గుర్తింపు, తగిన చికిత్స, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, పోషకాహారం పై కౌన్సిలింగ్, కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు, అవసరమైన చికిత్స, మాతా%-%శిశు కార్డులు అందజేత, పిల్లలలో సికిల్ సెల్ అనీమియా గుర్తింపు, చికిత్స, పిల్లలు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు, యుక్తవయసు బాలికలకు బహిష్టు పరిశుభ్రతపై అవగాహన, రక్తదాన శిబిరాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డుల అందజేత, ప్రత్యేక అవగాహన నిర్వహించి రోగులను గుర్తించి మెరుగైన వైద్య చికిత్సలు అందించామనీ పి.హెచ్.సి వైద్యాదికారి తెలిపారు. క్షయ నిర్మూలన టి.బి ముక్త్ భారత్ అభియాన్". ప్రజలందరూ టి.బి వ్యాధి పట్ల శ్రద్ధ వహించండి - టి.బి రహిత భారత్ కు సహకరించండని తెలిపారు. క్షయవ్యాధి (టీబీ) సాధారణ లక్షణాలలో 2 వారాలకు మించిన దగ్గు (రక్తంతో కూడిన కఫం రావచ్చు), బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు, నిరంతర అలసట జ్వరం, ఊపిరితిత్తులతో పాటు ఎముకలు, మెదడు, మూత్రపిండాలు వ్యాధి, నొప్పి, వాపు, ఎరుపుదనం కదలికలో ఇబ్బంది ఉండవచ్చునీ, వైద్య శిబిరంలో సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ భద్రం, సి హెచ్ ఓ పిర్చు, హెచ్ వి ముత్యాలమ్మ. హెల్ అసిస్టెంట్ చిన్నబాబు. ఏఎన్ఎం నీలవేణి. ఏఎన్ఎం అరుణ. ఏఎన్ఎం కుమారి. ఎం.ఎల్.హెచ్.పి అలక్య. ఉప సర్పంచ్ రామనాయుడు. వార్డ్ మెంబర్ అప్పలమ్మ, గ్రామపంచాయతీ రోగులు, తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన డిగ్రీ కళాశాలలో రంగ రంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు














### ఆకట్టుకున్న విద్యార్థుల ఆటపాటలు, బతుకమ్మ అలంకరణ

**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణంలోని శాలివాన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. గురువారం కళాశాల కరస్పాండెంట్ మోముల మాణిక్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకలలో భారీ ఎత్తులో బతుకమ్మను ప్రత్యేక పూలతో ముస్తాబు చేసి ప్రతిష్టించారు. పండితుల మంత్రాల మధ్య బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులు చప్పట్లతో బతుకమ్మ ఆటపాటలతో ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రత్యేకంగా కోలాటం బతుకమ్మ పాటలు అందర్నీ అలరింప చేశాయి. ఈ వేడుకకు తాండూరు పట్టణ ఎస్ ఐ పుష్పలతారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేదికపై ఆమె మాట్లాడుతూ. నేటి సమాజంలో పోటీ తత్వం ఎక్కువగా ఉందని అన్నారు విద్యార్థులు బాగా కష్టపడి ఆ పోటీని అధిగమించి జాబులు సంపాదించాలని అన్నారు. ఒకప్పుడు ఇదే వేదిక కింద ఉన్న నేను ఇప్పుడు జాబ్ సంపాదించి వేదికపైకి వచ్చానని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ల పై మక్కువ తగ్గించుకోవాలని సెల్ఫోన్లకు దూరంగా ఉండి తమ లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు అధిగమించాలని అన్నారు. ఏ విద్యార్థి కూడా పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కవదని జాబులు సంపాదించి జీవితంలో స్థిరపడాలని అన్నారు. అనంతరం మంచిగా ప్రదర్శన ఇచ్చిన ఎస్సై చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఎస్సైకి కళాశాల తరపునుంచి సత్కరించారు అనంతరం కోకట్ కాగ్న నదిలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్ చంద్ర, డైరెక్టర్లు వీరేందర్ , నాగారం మల్లేశం, బసంత్ ,రాధమ్మ , అకాడమిక్ డైరెక్టర్ సిద్ధి లింగయ్య, అధ్యాపకులు విద్యార్థులు తదితరులున్నారు

బజాజ్ ప్లాటినా.. హెూండా షైన్..

# ఇందులో ఏది బెటర్.. ఎంత మైలేజీ!



ప్రజలు బైక్ కొనడానికి వెళ్లినప్పుడల్లా, సరసమైన ధరలో మంచి మైలేజీని ఇచ్చే బైక్‌ను కొనాలని భావిస్తుంటారు. మెరుగైన మైలేజీకి పేరుగాంచిన ఇటువంటి అనేక బైక్‌లు ఇండియన్ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఈ బైక్‌లలో బజాజ్ ప్లాటినా, హెూండా షైన్ అనే రెండు పాపులర్ బైకులు కూడా ఉన్నాయి. బజాజ్ ప్లాటినా, హెూండా షైన్ మధ్య ఏ బైక్ ఎక్కువ మైలేజీని ఇస్తుందో చూద్దాం..

**బజాజ్ ప్లాటినా 100:** బజాజ్ ప్లాటినా 100లో కంపెనీ 102 సిసి ఇంజన్‌ని అందించింది. ఈ ఇంజన్ గరిష్టంగా 7.9 %ూా% పవర్‌తో 8.3 గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే ఈ బైక్ బరువు దాదాపు 117 కిలోలు. ఈ బైక్‌లో డ్రమ్ బ్రేక్‌లు అందించింది. దీనితో పాటు, 11 లీటర్ ఇంధన ట్యాంక్ కూడా ఉంది., స్పీడోమీటర్, ఫ్యూయల్ గేజ్, టాకోమీటర్, యాంటీ-స్కిడ్ బ్రేకింగ్ సిస్టమ్, 200 %ఎఎ% గ్రౌండ్ క్లియరెన్స్ కూడా ఈ బైక్‌లో కనిపిస్తాయి.

**హెూండా షైన్:** హెూండా షైన్ బైక్ గురించి మాట్లాడినట్లయితే.. ఈ శక్తివంతమైన బైక్‌లో 123.94 సిసి, 4-స్ట్రోక్, ఎస్ఐ, బిఎస్ ఇంజన్‌ని అమర్చారు. ఈ ఇంజన్ 7,500 వద్ద 7.9 శక్తిని అందిస్తుంది. 6,000 వద్ద 11 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే ఈ ఇంజన్‌తో 5-స్పీడ్ ట్రాన్స్‌మిషన్ కూడా అనుబంధించి ఉంది. ఈ బైక్ ఐదు రంగుల ఆప్షన్‌లలో మార్కెట్లో అందుబాటులో ఉంది.

**బజాజ్ ప్లాటినా, హెూండా షైన్ ఇందులో ఏది మంచిది?**

బజాజ్ ప్లాటినా 100 అత్యధిక మైలేజ్ బైక్‌లలో ఒకటిగా పరిగణిస్తారు. బజాజ్ ప్లాటినా 100 మైలేజ్ లీటరుకు 72 కిలోమీటర్లు అని కంపెనీ పేర్కొంది. హెూండా షైన్ 55 %ఎజూశ్రీ% మైలేజీని ఇస్తుంది. ఈ బైక్ ఫ్యూయల్ ట్యాంక్ కెపాసిటీ 10.5 లీటర్లు. ఈ బైక్ ఒక్కసారిగా ట్యాంక్‌ను నింపడం ద్వారా 550 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు.

# జీఎస్టీ వసూళ్లు 1.77 లక్షల కోట్లు

**గతంతో పోల్చితే డిసెంబర్‌లో 7.3 శాతం వృద్ధి**




వస్తు, సేవల పన్ను వసూళ్లు అంతకంతకు పెరుగుతున్నాయి. గడిచిన సంవత్సరం చివరి నెలలో రూ.1.77 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. దీంట్లో సెంట్రల్ జీఎస్టీ కింద రూ.32,836 కోట్లు వసూలవగా, స్టేట్ జీఎస్టీ కింద రూ.40,499 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద రూ. 47,783 కోట్లు, సెస్ రూపంలో రూ.11, 471 కోట్లు వసూలయ్యాయి. అలాగే రూ.22,490 కోట్లు రిఫండ్ రూపంలో చెల్లింపులు జరిపింది. మొత్తంగా డిసెంబర్‌లో రూ.1.77 లక్షల కోట్లు వసూలైనట్లు, క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.65 లక్షల కోట్లతో పోలిస్తే 7.3 శాతం అధికమని పేర్కొంది. దీంట్లో దేశీయంగా జరిపే లావాదేవీలపై విధించిన జీఎస్టీతో రూ.1.32 లక్షల కోట్లు సమకూరగా, దిగుమతి చేసుకునే వస్తువులపై విధిస్తున్న పన్నులతో మరో రూ.44,268 కోట్లు సమకూరాయి. నవంబర్ నెలలో రూ.1.82 లక్షల కోట్ల పన్ను వసూలైంది. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత ఏప్రిల్ 2024లో అత్యధికంగా రూ.2.10 లక్షల కోట్లు వసూలయ్యాయి.

# జోరుగా యూపీఐ లావాదేవీలు

**డిసెంబర్‌లో 8% ఎగిసి రూ.23 లక్షల కోట్లకు**




దేశంలో ఆన్‌లైన్ పేమెంట్స్ జోరుగా సాగుతున్నాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు గత నెల డిసెంబర్‌లో 8 శాతం ఎగిసి 1,673 కోట్లుగా నమోదయ్యాయి. భారత్‌లో యూపీఐ లావాదేవీలు మొదలైన (2016 ఏప్రిల్) దగ్గర్నుంచి ఇదే అత్యధికం కావడం గమనార్హం. వీటి విలువ కూడా 8 శాతం ఎగబాకి రూ.23.25 లక్షల కోట్లకు చేరింది. నిరుడు అక్టోబర్ (రూ.23.50 లక్షల కోట్లు) తర్వాత ఇదే గరిష్ఠం. నవంబర్‌లో రూ.21.55 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) వివరాల ప్రకారం గత ఏడాది మొత్తంగా దేశంలో 17,200 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. 2023తో పోల్చితే ఇది 46 శాతం ఎక్కువ. నాడు 11,800 కోట్లే లావాదేవీలే. విలువపరంగా చూస్తే.. రూ.183 లక్షల కోట్ల నుంచి రూ.247 లక్షల కోట్లకు పెరిగింది. దీంతో 35 శాతం వృద్ధిచెందినట్లైంది. కాగా, నవంబర్‌తో పోల్చితే రోజువారీ లావాదేవీలు డిసెంబర్‌లో 51.6 కోట్ల నుంచి 54 కోట్లకు పెరిగాయి. విలువ కూడా రూ.71,840 కోట్ల నుంచి రూ.74,990 కోట్లకు ఎగిసింది. ఇదిలావుంటే ఐఎంపీఎస్ లావాదేవీలు నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో 8 శాతం పుంజుకొన్నాయి.

# తొలి రోజు రూ.79 వేలు దాటిన బంగారం అదే బాటలో వెండి



కొత్త సంవత్సరంలో తొలి రోజు బులియన్ మార్కెట్లో ధగధగలు నమోదయ్యాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం ధర తులం రూ.440 వృద్ధి చెంది రూ.79,390 పలికింది. స్టాకిస్టులు తాజాగా కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇవ్వడంతో బంగారం ధర పెరిగింది. మంగళవారం తులం బంగారం ధర (99.9 శాతం స్వచ్ఛత) రూ.78,950 పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర బుధవారం రూ.440 వృద్ధితో రూ.78,840లకు చేరుకున్నది. మంగళవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.78,400 వద్ద స్థిర పడింది. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.800 వృద్ధితో రూ.90,500 వద్ద స్థిర పడింది. మంగళవారం కిలో వెండి ధర రూ.89,700 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్) లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర ఫ్లాట్‌గా రూ.76,893 పలికింది. సిల్వర్ కాంట్రాక్ట్ మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.28 పతనమై రూ.87,550 వద్ద స్థిర పడింది. నూతన సంవత్సరం సందర్భంగా అంతర్జాతీయ మార్కెట్లకు బుధవారం సెలవు అని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

# కష్టమర్లను ఆకట్టుకునేందుకు.. ఈవీలపై రాయితీల వర్షం

**టాటా, మహీంద్రా, హీరో, ఏథర్ వాహనాలు చౌక**

**పాపులర్ మాడళ్లపై రూ.3 లక్షల వరకు డిస్కౌంట్లు**




విద్యుత్తు ఆధారిత వాహన (ఈవీ) ధరలు దిగొస్తున్నాయి. మార్కెట్‌లోని టాప్ కంపెనీలు తమ పాపులర్ మాడళ్లపై భారీ రాయితీలను ప్రకటించాయి. టాటా, మహీంద్రా, హీరో, ఏథర్ సంస్థలు ఆయా ఈవీలపై ఏకంగా రూ.3 లక్షలదాకా రేట్లను తగ్గించడం విశేషం. డిస్కౌంట్లున్న ఈవీల్లో కార్లు, బైకులు కూడా ఉండటం గమనార్హం. సంప్రదాయ ఇంధన (పెట్రోల్ లేదా డీజిల్) ఆధారిత వాహనాలు కాలుష్యానికి దారి తీస్తున్న నేపథ్యంలో అటు వాహనదారులు, ఇటు ప్రభుత్వాలు ఈవీల కొనుగోళ్లను ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత కొన్నేండ్లుగా ఆటో అమ్మకాల్లో ఈవీల వాటా సైతం పెరిగింది. అయినప్పటికీ ఈవీలపై తయారీదారులు పెద్ద ఎత్తున డిస్కౌంట్లు ప్రకటించడం మారిన మార్కెట్ పరిస్థితులకు అద్దం పడుతున్నది.

**ఇదీ సంగతి..**

డిమాండ్‌కు మించి పెరిగిన ఉత్పత్తి, డీలర్ల వద్ద పేరుకుపోయిన వాహన నిల్వలు, తగ్గిన విడిభాగాల ధరలు.. మార్కెట్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్స్ రేట్లపై డిస్కౌంట్లకు కారణమయ్యాయి. కొత్తగా వచ్చిన కార్పొరేట్ యావరేజ్ ఫ్యూయెల్ ఎఫిషియెన్సీ (కేఫ్) రెగ్యులేషన్లు కూడా ఇప్పుడున్న మాడళ్లపై ధరల తగ్గింపు దిశగా కంపెనీలను నడిపించాయని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. ఈ క్రమంలోనే టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ400, హీరో వీ1 ప్రో-వీ1 ప్లస్, ఏథర్ 450-రిజ్టా మాడళ్లు చౌకయ్యాయని పేర్కొంటున్నాయి. చివరకు ఆన్‌లైన్ మార్కెటీర్ ఫ్లిప్‌కార్ట్ కూడా ఎలక్ట్రిక్ టూవీలర్లపై రూ.2,500-5,000 మేర ధరల్ని తగ్గించేసింది. ఇక ఈ డిస్కౌంట్లలో ఎక్కువ భాగం వాహన తయారీ సంస్థలు భరిస్తుండగా, మిగతా వాటాను డీలర్లు మోస్తున్నారు. ఎక్స్చేంజ్ బోనస్‌లు రూ.15,000 వరకు ఇస్తుండగా, ట్రేడ్ డిస్కౌంట్లు రూ.3,000-5,000 మధ్య ఉన్నాయి. మొత్తానికి దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూ ఇయర్ జోష్‌ను అందిపుచ్చుకున్న వాహన రంగ కంపెనీలు.. పొంగల్, సంక్రాంతి ఉత్సాహాన్నీ క్యాష్ చేసుకోవాలని చూస్తున్నాయి.

**ఈ ఏడాది 15 కొత్త మాడల్స్**

ఈ ఏడాది దేశీయ మార్కెట్‌లోకి ఏకంగా 15 కొత్త ఈవీలు రావచ్చని సమాచారం. అందులో మారుతీ సుజుకీ నుంచి ఈ-




విటారా కూడా ఉండొచ్చని తెలుస్తున్నది. ఇక ఇప్పటికే దేశీయ ఈవీ మార్కెట్‌ను శాసిస్తున్న టాటా మోటర్స్ నుంచి సఫారీ, హారియర్ ఈవీ రకాలు రావచ్చని అంటున్నారు. అలాగే సియెర్రా ఈవీ పరిచయం కాబోతున్నట్టు చెప్తున్నారు. ఈ రెండు నెలల్లోనే ఇవి మార్కెట్‌కు వస్తాయని అంచనా. గత ఏడాది పంచ్, కర్వ్ ఈవీలను మార్కెట్‌లోకి టాటా తీసుకొచ్చిన సంగతి విదితమే. మరోవైపు మహీంద్రా నుంచి ఎక్స్‌యూవీ700, ఎక్స్‌యూవీ4ఎక్స్‌వో ఈవీలు రావచ్చని తెలుస్తోంది. ఇక హ్యుందాయ్ పాపులర్ మాడల్ క్రెటా కూడా ఈవీగా అందుబాటులోకి రాబోతున్నది. కియా ఈవీ5, ఎంజీ సైబర్‌స్టార్ వంటివి కూడా ఈ లిస్టులో ఉన్నాయి. కాగా, 2030 నాటికి భారతీయ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ టూవీలర్ల వాటా దాదాపు 25 శాతానికి, ఈవీ ప్యాసింజర్ కార్ల వాటా 15 శాతానికి చేరవచ్చని ఇండస్ట్రీ నిపుణులు అంచనా వేస్తున్నారు. మారుతీ, టయోటా, హ్యుందాయ్, హీరో, బజాజ్, టీవీఎస్, హెూండా తదితర ప్రధాన సంస్థలు ఈవీ మార్కెట్‌పై దృష్టి పెడితే దేశీయ ఈవీ మార్కెట్ పరుగులు పెడుతుందని కూడా వారు విశ్లేషిస్తున్నారు.

# రికార్డుస్థాయికి ప్యాసింజర్ వాహనాల సేల్స్ టాప్‌గేర్‌లో మారుతి సుజుకీ









**డిసెంబర్‌లో వాహన అమ్మకాలు**

| సంస్థ | 2024 | 2023 | వృద్ధి (శాతం) |
|---|---|---|---|
| మారుతి సుజుకీ | 1,78,248 | 1,37,551 | 30 |
| హ్యుందాయ్ | 55,078 | 56,450 | -2 |
| ఆడీ ఇండియా | 5,816 | 7,931 | -27 |
| టయోటా కిర్లోస్కర్ | 29,529 | 22,867 | 29 |
| మహీంద్రా | 69,768 | 41,424 | 16 |
| వీఈ కమర్షియల్ | 8,324 | 8,026 | 3.7 |
| నిస్సాన్ మోటర్ | 11,676 | 7,711 | 51.42 |
| జేఎస్‌డబ్ల్యూ ఎంజీ | 7,516 | 3,785 | 55 |
| బజాజ్ ఆటో | 3,23,125 | 3,26,806 | -1 |
| సుజుకీ మోటర్‌సైకిల్ | 96,804 | 78,834 | 22 |

దేశవ్యాప్తంగా ప్యాసింజర్ వాహన విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. గడిచిన సంవత్సరానికిగాను దేశీయంగా 43 లక్షల యూనిట్ల ప్యాసింజర్ వాహనాలు అమ్ముడయ్యాయి. వాహన దిగ్గజాలైన మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్, టయోటా కిర్లోస్కర్ మోటర్, కియాలు అత్యధిక వార్షిక వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు కలిసొచ్చింది. పీవీల విక్రయాలు దూసుకోవడానికి ప్రధానంగా గ్రామీణ ప్రాంత మార్కెట్ చాలా కీలక పాత్ర పోషించిందని, 2023లో అమ్ముడైన 41.1 లక్షల యూనిట్లతో పోలిస్తే రెండంకెల వృద్ధి నమోదైందని మారుతి సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. గతేడాదిలో మారుతి అత్యధికంగా 17,90,977 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను విక్రయించింది. చిన్న స్థాయి నగరాలు, పట్టణాల్లో సైతం రిటైల్ అవుట్‌లెట్లను తెరవడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని,

**గత ఏడాది కంపెనీల వాహన విక్రయాలు**

మారుతి సుజుకీ 17,90,977 యూనిట్ల వాహనాలను విక్రయించింది.

హ్యుందాయ్ మోటర్ ఇండియా అత్యధికంగా 6,05,433 యూనిట్ల అమ్మకాలు జరిపింది. వీటిలో ఎస్‌యూవీ వాహనాల వాటా 67.6 శాతంగా ఉన్నది.

**టాటా మోటర్స్ 5.65 లక్షల వాహనాలను విక్రయించింది.**

టయోటా కిర్లోస్కర్ మోటర్ రికార్డు స్థాయిలో గతేడాది 3,26,329 యూనిట్ల వాహన అమ్మకాలు జరిపింది. 2023లో విక్రయించిన 2,33,346 యూనిట్లతో పోలిస్తే 40 శాతం అధికం.

# కాస్త తగ్గినా.. భవిష్యత్తు పతంజలి షేర్లదే.. విశ్వాసం వ్యక్తం చేసిన అమెరికన్ దిగ్గజం!




బాబా రామ్‌దేవ్‌తో అనుబంధంగా ఉన్న పతంజలి ఫుడ్స్ షేర్లు బుధవారం కాస్త పడిపోయాయి. కానీ పెట్టుబడిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కంపెనీ ఇటీవల జీఎస్టీ సంస్కరణలు తీసుకురావడం వల్ల ఈ క్షీణత సంభవించింది. దీని వల్ల స్టాక్ మార్కెట్లో సాంకేతిక మార్పు వచ్చింది. ఇది కంపెనీ మార్కెట్ విలువను లేదా పెట్టుబడిదారుల సంపదను ప్రభావితం చేయదు జెఫరీస్ పేర్కొంది.బాబా రామ్‌దేవ్‌తో అనుబంధంగా ఉన్న పతంజలి ఫుడ్స్ షేర్లు బుధవారం కాస్త పడిపోయాయి. కానీ పెట్టుబడిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కంపెనీ ఇటీవల జీఎస్టీ సంస్కరణలు తీసుకురావడం వల్ల ఈ క్షీణత సంభవించింది. దీని వల్ల స్టాక్ మార్కెట్లో సాంకేతిక మార్పు వచ్చింది. బుధవారం బిఎస్ఇలో పతంజలి ఫుడ్స్ షేర్లు స్వల్పంగా తగ్గి రూ. 600 కంటే తక్కువగా ట్రేడ్ అయినప్పటికీ, ప్రపంచంలోని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలలో ఒకటైన జెఫరీస్ పతంజలిపై బలమైన విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. పతంజలి ఫుడ్స్ షేర్ల సంఖ్య పెరిగింది. అందువల్ల, షేర్ ధర కూడా దామాషా ప్రకారం పడిపోయింది. ఇది కంపెనీ మార్కెట్ విలువను లేదా పెట్టుబడిదారుల సంపదను ప్రభావితం చేయదు జెఫరీస్ పేర్కొంది. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్తన లక్ష్య ధరను రూ. 695కి పెంచింది. కొనుగోలు రేటింగ్‌ను కేటాయించింది. దీంతో కంపెనీ షేర్లు మరోసారి పెట్టుబడిదారులకు హాట్ స్పాట్‌గా మారాయి. మెరుగైన వంట నూనె అమ్మకాలు, పండుగ సీజన్‌లో పెరుగుతున్న డిమాండ్, కీలక వ్యాపార విభాగాలలో మార్జిన్‌లలో స్థిరమైన పెరుగుదల వంటి అనేక సానుకూల అంశాలను బ్రోకరేజ్ వెల్లడించింది. జెఫరీస్ కంపెనీ స్టాక్ కోసం మూడు సాధ్యమైన ఫలితాలను వివరించింది. దీని బేస్ దృష్టాంతంలో %ఖీ%2025-28 కంటే 9% %జ+ూ=% వద్ద ఆదాయం పెరుగుతుందని అంచనా వేసింది. మార్జిన్లు 90 బేసిస్ పాయింట్లు మెరుగుపడతాయి, ఇది 19% ఎర్నింగ్స్ పర్ షేరు (%జూూ%) వృద్ధికి, రూ. 695 ధరకు షేర్ వాటా పెరగడానికి దారితీసింది. అప్‌సైడ్ దృష్టాంతంలో 130 బేసిస్ పాయింట్ల మార్జిన్ విస్తరణతో 10% ఆదాయ వృద్ధి నమోదు చేసింది. ఇది రూ. 760 లక్ష్య ధరకు దారితీస్తుంది. అయితే ప్రతికూల దృష్టాంతంలో 5% ఆదాయ వృద్ధి తో రూ. 480 పలికింది.

జెఫరీస్ ప్రకారం, పతంజలి ఫుడ్స్ మొదటి త్రైమాసికంలో మందగమనాన్ని ఎదుర్కొంది. ప్రధానంగా ప్రభుత్వం ముడి వంట నూనెపై కస్టమ్స్ సుంకాలను తగ్గించడం వల్ల కొత్త ప్రతికూలంగా మారాయి. దీని ఫలితంగా వ్యాపారులు జాబితాలను తగ్గించడం, జాబితా విలువలను సర్దుబాటు చేయడం జరిగింది. ఇది స్వల్పకాలిక అమ్మకాలపై ప్రభావం చూపింది. ఈ ప్రతికూల పరిస్థితి దాటిపోయినందున, రాబోయే త్రైమాసికాల్లో మెరుగైన పనితీరుకు పతంజలి మంచి స్థితిలో ఉందని నివేదిక పేర్కొంది.

ప్రస్తుతం కొనసాగుతున్న పండుగ సీజన్ ముఖ్యంగా ప్రధాన వస్తువులు, నెయ్యి, ఆయుర్వేద ఉత్పత్తులలో వినియోగాన్ని గణనీయంగా పెంచుతుందని బ్రోకరేజ్ స్పష్టం చేసింది. తినదగిన నూనెల వ్యాపారం మధ్యస్థ కాలంలో ఒక అంకె వృద్ధిని మాత్రమే చూడవచ్చు. అయితే ఇతర ఉత్పత్తి వర్గాలలో డిమాండ్ బలంగా ఉంటుందని భావిస్తున్నారు నెయ్యి, బిస్కెట్లు, సోయా ముక్కలు, ఆయుర్వేద సప్లిమెంట్లతో కూడిన పతంజలి ఆహార వ్యాపారం 2026 ఆర్థిక సంవత్సరం నాటికి క్రమంగా మెరుగుపడుతుందని, నిర్వహణ 10% ఆదాయ వృద్ధిని, 8-10% మార్జిన్‌లను లక్ష్యంగా పెట్టుకుందని భావిస్తున్నారు. అదే సమయంలో, నవంబర్ 2024 కొనుగోలు తర్వాత ఇంటిగ్రేటెడ్ హెూమ్, పర్సనల్ కేర్ విభాగం 15% వృద్ధి చెందుతుందని అంచనా వేయడం జరిగింది. దాదాపు 200 బేసిస్ పాయింట్ల మార్జిన్ విస్తరణకు అవకాశం ఉంది. కంపెనీ ఫామ్ తోటల వ్యాపారం మార్చి 2022లో 60,000 హెక్టార్ల నుండి 92,000 హెక్టార్లకు పైగా విస్తరించింది. ఈ తోటలు పరిపక్వం చెందుతున్నప్పుడు, జెఫరీస్ మీడియం నుండి హై 10% %జుదీ×ుణూ% మార్జిన్‌ను ఆశిస్తోంది. ఇది లాభదాయకతను పెంచడానికి సహాయపడుతుంది. నెయ్యి, బిస్కెట్లు, టూత్‌పేస్ట్, సోయా చంక్స్, సబ్బు, ఫేస్ వాష్ వంటి కీలక ఉత్పత్తులపై ఇటీవల %+ూ% తగ్గింపు డిమాండ్, అమ్మకాలను పెంచుతుందని భావిస్తున్నారు. స్వల్పకాలిక నిల్వలు ఫలితాలపై స్వల్ప ప్రభావాన్ని చూపినప్పటికీ, మొత్తం మధ్యకాలిక దృక్పథం సానుకూలంగానే ఉంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com